# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 7 సంచిక -04 కృష్ణా/విజయవాడ ఏప్రిల్ - 2026 పేజీలు - 36 రూ.20.00



## అమరజీవి కా॥ అప్పారి వెంకటస్వామి

# ఏవిఏస్ స్మారకోపన్యాసం


యుటిఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


యుటిఏఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్


ప్రముఖ రాజకీయ విశ్లేషకులు వి.రాంభూపాల్


పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి


జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు


మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు


యుటిఏఫ్ సంరక్ష - ఫ్రీ మెడికల్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరణ


ఏవిఏస్ స్మారకోపన్యాసం కార్యక్రమంలో పాల్గొన్న వారు


ఫ్రీ మెడికల్ క్యాంప్‌లో బ్లడ్, షుగర్ టెస్ట్


ఫ్రీ మెడికల్ క్యాంప్‌లో కంటి పరీక్షలు

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక



## సంపాదక వర్గం

**కె.సురేష్ కుమార్**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
ఎం. లలితశ్రీ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| పాఠం చెప్పటం ఒక కళ | - 05 |
| జాతీయం - అంతర్జాతీయం | - 06 |
| నా కంచంలో విషం కక్కకండి | - 07 |
| యుద్ధమా? పోరాటామా? | - 08 |
| మేధావులు గొంతు విప్పకపోతే... | - 09 |
| అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సభ | - 11 |
| మన అమరజీవి అప్పారి వెంకటస్వామి | - 13 |
| హక్కుల సాధనకు ప్రేరణ | - 14 |
| చిలక ప్రాణం ... కని పెట్టాలి | - 15 |
| నేనెరిగి అప్పారి అప్పారి వెంకటస్వామి | - 16 |
| ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోలేమా? | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 18 |
| ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం | - 19 |
| నిమ్మకాయలు (చిన్నకథ) | - 20 |
| ఉద్యమ వార్తలు | - 21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 31 |



| | | | |
|---|---|---|---|
| 5 సం॥ చందా | : | ` | 850-00 |
| 2 సం॥ చందా | : | ` | 375-00 |
| సం॥ చందా | : | ` | 200-00 |

**Union Bank Online**

A/c No. 346402010025027

IFSC Code : UBIN0534641

**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# యుద్ధం అమానవీయం - శాంతి అభిలషణీయం

అమెరికా సామ్రాజ్యవాద దాహం, ఇజ్రాయెల్ మత దురహంకార ఆధిపత్య ధోరణి రెండూ కలిసి ఇరాన్‌లో నాయకత్వ మార్పే లక్ష్యంగా యుద్ధానికి దిగాయి. బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లతోపాటు అనేక ఖరీదైన అత్యాధునిక ఆయుధాలతో దాడి చేసి ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీ, ఆయన కుటుంబాన్ని తుడిచిపెట్టాయి. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పైన, చమురు సంపన్న గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాల మీద ఇరాన్ దాడులు చేసింది. యుద్ధం తీవ్రతరమవుతూ ముന്ముందు మరింత భారీ ప్రాణనష్టాన్నీ, ఆస్తి నష్టాన్నీ తెచ్చిపెట్టనుంది. విధ్వంస, బీభత్సాలను సృష్టించనుంది. కాల్పులు విరమించి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా పట్టించుకోని అమెరికా, ఇజ్రాయెల్.. సామ్రాజ్య విస్తరణ, ప్రపంచాధిపత్యం కోసమే ఆరాటపడుతున్నాయి.

శాంతియుత ప్రయోజనాలకు, పౌర విద్యుత్ అవసరాలకు మాత్రమే అణు ఇంధన శుద్ధి సామర్థ్యాన్ని సమకూర్చుకుంటున్నామని ఇరాన్ మొదటి నుంచీ చెబుతోంది. కానీ, ఈ ముసుగులో ఆ దేశం అణ్వస్త్ర తయారీకి కావాల్సిన యురేనియంను సిద్ధం చేస్తోందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్‌తో కలసి అమెరికా దాడికి దిగింది. కానీ, అమెరికా అసలు లక్ష్యం వేరు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పశ్చిమాసియాలోని చమురు నిల్వలే చోదక శక్తులు. ఆ నిల్వలను తమ గుప్పిట్లోకి తీసుకోవాలని అమెరికా కుతంత్రాలకు ఇరాన్ నుంచి గట్టి ప్రతిఘటన ఎదురవుతోంది.

చమురు నిల్వలపై నియంత్రణ సాధించడం ద్వారా చైనా, ఇండియా, ఆగ్నేయాసియా, ఐరోపా వంటి ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలను అదుపు చేసి, తన ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని అమెరికా ఆశిస్తోంది. ముఖ్యంగా చైనా ఎదుగుదల వల్ల తన ప్రాధాన్యం తగ్గుతోందని అమెరికా గుర్తించింది. అందుకే ప్రపంచాధిపత్యం కోసం అమెరికా ప్రస్తుతం యుద్ధానికే ప్రాధాన్యమిస్తోంది. ఇజ్రాయెల్ దీనికి ఒక సాధనంగా ఉపయోగపడుతోంది. సయోధ్యకు సిద్ధమన్నప్పటికీ...

ఇరాన్‌పై గత ఏడాది అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలసికట్టుగా దాడులు చేశాయి. దానికి ప్రతిగా ఇరాన్ ఇజ్రాయెల్‌లోని నాలుగు వందల స్థలాలపై క్షిపణి దాడులు చేసింది. అయినా ఆ యుద్ధంలో తాము గెలిచేశామనీ, ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇది అమెరికాలోని చమురు సంస్థలను కానీ, యూదు వర్గాన్ని కానీ సంతృప్తి పరచలేకపోయింది. పశ్చిమాసియా చమురు నిల్వలను పూర్తిగా తమ అదుపులోకి తెచ్చుకోవడమే ఈ వర్గాల లక్ష్యం.

ఇరాన్ మొదటి నుంచీ అణ్వాయుధాలను తయారు చేయబోమని స్థిరంగా చెబుతూనే ఉంది. ఈ మేరకు సమగ్ర, సంయుక్త కార్యాచరణ ప్రణాళిక (జెసీపీవోఏ) ఒప్పందంపై సంతకం చేసింది కూడా. అయితే, ట్రంప్ 2018లో దీని నుంచి వైదొలగి గతంలో కన్నా కఠినమైన ఆంక్షలు విధించారు. అమెరికా పనిగట్టుకుని ఇరాన్ కరెన్సీ పతనమయ్యేట్లు చేయడం వల్ల అక్కడ నిరసనలు మిన్నంటాయని అమెరికా ఆర్థిక మంత్రి స్వయంగా చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను మరింత రెచ్చగొట్టడానికి అమెరికా రహస్యంగా వేల సంఖ్యలో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఇరాన్‌కు పంపిందని నేషనల్ ఎండోమెంట్ ఆఫ్ డెమోక్రసీ అధ్యక్షుడు అమెరికా కాంగ్రెస్ ముందు వెల్లడించారు.

నిజానికి ఇటీవల ఒమన్‌లో జరిగిన చర్చలు అణు ఇంధన శుద్ధిపై ఇరాన్ ఒక ఒప్పందానికి సిద్ధంగా ఉందని సూచించాయి. సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించడంతోనే ఇరాన్‌పై అమెరికా దండయాత్రకు దిగిందే తప్ప, చర్చలు స్తంభించిపోవడం వల్ల కాదని అర్థమవుతోంది. ఇరాన్ చమురు వనరులపై ఆర్థిక, రాజకీయ నియంత్రణ సాధించాలని అమెరికా భీష్మించింది. పశ్చిమాసియాలో తన బంటు అయిన ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని ఇరాన్ అంగీకరించకపోవడం అమెరికాకు నచ్చలేదు. అందుకే సంధికి సిద్ధమంటున్నా ఇరాన్‌పై దాడి చేసింది. అమెరికా అంతే.. అది దాని కండకావరం.

పశ్చిమ ఆసియాలో తానే ప్రబల శక్తిగా నిలవాలని ఇజ్రాయెల్ చూస్తోంది. తాను కోల్పోతున్న ఏకధ్రువ ఆధిపత్యాన్ని ఎలాగైనాసరే నిలబెట్టుకోవాలని అమెరికా ఉవ్విళ్లూరుతుంది. ఆ లక్ష్యసాధనకే చమురు నిల్వలపైన, చమురు ఉత్పత్తి దేశాల సంఘం (ఒపెక్ ప్లస్) మీద నియంత్రణ సాధించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దానికి ఇరాన్ పెద్ద అడ్డంకిగా మారింది.

ఇరాన్ నిరంతరం అమెరికా సామ్రాజ్యవాదాన్నీ, ఇజ్రాయెల్ జియోనిస్టు ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూనే ఉంది. కానీ, పశ్చిమాసియాలోని సున్నీ రాజ్యాలతో షియా దేశమైన ఇరాన్‌కు వైరుధ్యం ఉండటంతో ఒంటరిపోరు సాగించాల్సి వస్తోంది. చమురు సంపన్న గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్‌లు సున్నీ శాఖకు చెందినవి. వాటిలో అనేకం ఇజ్రాయెల్‌తో సయోధ్యకు ఉద్దేశించిన ఒప్పందాలపై అమెరికా ప్రోద్బలం వల్ల సంతకాలు చేశాయి కూడా. రష్యా, చైనాలు ఇరాన్‌కు రక్షణ, క్షిపణి సాంకేతికతలను అందిస్తున్నాయి. అయినా ఏళ్ల తరబడి అమెరికా ఆర్థిక ఆంక్షలకు గురవుతున్న ఇరాన్ అగ్రరాజ్యాన్ని ఎదిరించగల స్థితిలో లేదు. ఆర్థికంగా, సైనికంగా స్వతంత్ర పంథాను అనుసరిస్తూ తమకు లొంగని దేశాలను (ఇరాక్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్, లిబియా, లెబనాన్) నాశనం చేయడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ఉమ్మడి వ్యూహం. అమెరికా యుద్ధానికీ, పెత్తనం చెలాయించడానికి అలవాటు పడింది. ఆధిపత్యం దానికి వ్యసనమైపోయింది. అధునాతన ఆయుధాలు, కృత్రిమ మేధ (ఏఐ) అమెరికా ఆధిపత్య కాంక్షకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రపంచం నిరసిస్తున్నా.. ఆ మాత్రం నిరసనలు శాంతి స్థాపిస్తాయని ఆశించలేం. అమెరికా సామ్రాజ్యవాదం ధోరణిలో మార్పు వచ్చే వరకు ఈ యుద్ధం, ప్రతిఘటనల చక్రం ఉంటుంది. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంలో అనేకమంది మరణించడమే గాక, ప్రపంచదేశాలన్నీ అనేక ఇబ్బందులు పడుతున్నాయి.

అందుకే యుద్ధం అనాగరికమే కాదు అమానుషం కూడా. గనుక అందరమూ ప్రపంచ శాంతినే కాంక్షించాలి. శాంతి అభిలషణీయం. అదే అభ్యుదయం.

**యుద్ధం వద్దు - ప్రపంచ శాంతి ముద్దు**


PRINTED AND PUBLISHED BY **KANDALA SATYA SUBRAHMANYA PRASAD**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : K SURESH KUMAR**

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | 4 | | ■ |
| 5 | ■ | | ■ | 6 | ■ | | ■ | 7 |
| 8 | | ■ | 9 | | | ■ | 10 | |
| ■ | ■ | 11 | ■ | | ■ | 12 | ■ | |
| 13 | | | | ■ | 14 | | | |
| ■ | ■ | | ■ | 15 | ■ | | ■ | ■ |
| 16 | | ■ | 17 | | | ■ | 18 | 19 |
| | ■ | 20 | ■ | | ■ | 21 | ■ | |
| ■ | 22 | | | ■ | 23 | | | ■ |

## గత మార్చి నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 చేం | 2 బో | లు | ■ | 3 గృ | 4 హ | ము | ■ |
| 5 తా | ■ | ధి | ■ | 6 శ | ■ | నీ | ■ | 7 తా |
| 8 త | రం | ■ | 9 పా | త | కం | ■ | 10 రీ | టా |
| ■ | ■ | 11 ల | ■ | కం | ■ | 12 తె | ■ | కు |
| 13 శా | ర్దూ | ల | ము | ■ | 14 జ | నా | న | లు |
| ■ | ■ | న | ■ | 15 కం | ■ | ళి | ■ | ■ |
| 16 కా | దు | ■ | 17 బీ | ట | లు | ■ | 18 దా | 19 వా |
| ళీ | ■ | 20 ది | ■ | కం | ■ | 21 ప | ■ | ల్మీ |
| ■ | 22 ఊ | పి | రి | ■ | 23 నా | గ | సా | కి |

### ఆధారాలు

– యం. జోగిరాజు

**అడ్డం**

1) తల్లి
3) తండ్రి సోదరి
8) వెలుతురు,
9) ఒక ఋషి, కాంతి కిరణం
10) బేబీ
13) పల్సెస్ అనగా
14) చీకటి
16) దీనిని దేవతల లోయ అంటారు.
17) ఇది పెరిగితే ఒళ్ళు నొప్పులే
18) పిసిని గొట్టు
22) ఒక గ్రహం
23) నీరు ఎరిగేది

**నిలువు**

2) యాక్సెస్ తెలుగులో
4) మంచంలో ఉండి కుట్టేది
5) నివాసం
6) గిరి+ఈశ
7) మేలు చేయటం
11) మహా భారతంలో ఈరాజు సుదేష్ణభర్త
12) కైకేయి చెలికత్తె
15) తెలంగాణ ఎమ్మెల్యే దన్సారి అనసూయను ఇలా కూడా పిలుస్తారు.
16) కుతంత్రం
19) పేరుగా ఉన్నా ఇలా అంటాము, కొంత భాగం
20) చేతికి తొడిగేది
21) తెలుగు తాలి రామాయణ కవయిత్రి

- (సమాధానాలు వచ్చే సంచికలో)

### పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2026 ఏప్రిల్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

### పద వికాసం ఫిబ్రవరి నెల విజేతలు

1. ఐ.డి.కె.డి.రాజేశ్వరి రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
2. డా॥ ముగ్రీ పిచ్చయ్య గిద్దలూరు (మం), మార్కాపురం (మెయిల్)
3. ఆర్.నారాయణ దర్శి (మం), ప్రకాశం జిల్లా (మెయిల్)
4. ఈదే వెంకటభరత కుమారి తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
5. షేక్ బాజీ తిరువూరు (మం), ఎన్.టి.ఆర్. (మెయిల్)

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

## ఊరుబడి

– ఈదే వెంకట భరతకుమారి, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా



ఊరుబడి ఉనికిని తెలుసుకో
ఎందరో మహనీయులకు
చదువు నేర్పిన జ్ఞానగుడి
ఎన్నో జీవితాలు మలుపు తిప్పిన
మన ఊరు బడి
కన్నతల్లి లాంటి ఊరు బడిని
కాదని వదిలేయకండి
అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో
ఉన్నత స్థాయి విద్యను అందించే
ఊరుబడి మన చదువుల గుడి
ఉన్నత స్థితిని పొందాలంటే
రావాలి మన ఊరు బడికి
కార్పొరేట్ మోజులో
పరుగు పరుగున బస్సు ఎక్కి
ప్రాణహాని కొని తెచ్చుకోవద్దు
పసిపిల్లలను పొదివి పట్టుకుని
తల్లి ఒడి లాంటి ఊరు బడి
కన్న పిల్లల వలే కంటికి రెప్పలా
కాచుకుంటుంది కాదనకండి
ఊరుబడిని చదువుల గుడిని
ఉచిత పుస్తకాలు ,ఉచిత యూనిఫామ్,
ఉచిత వైద్య పరీక్షలు ,ఉన్నత స్థాయి ఉపాధ్యాయులు
ఉచిత విద్యనందిస్తోంది ఊరుబడి
పిలుస్తోంది రండి చేరండి చేర్పించండి

పాఠం చెప్పటం ఒక కళ. పుస్తక సమీక్ష. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు అన్నట్టుగా "నా విద్యార్ధనకు, అదృష్టవశాత్తూ నా పాఠశాల ఏనాడూ అడ్డంకి కాలేదు "అన్న మార్క్ ట్వయిన్ కొటేషన్ తో "నేనింకా చదువుతున్నాను" అనే శీర్షికతో మొదలు పెట్టారు రచయిత ఈ పుస్తకాన్ని. పాఠశాల అంటే ఏమిటి, ఉపాధ్యాయులు ఎలా ఉండాలి, ఎలా చెప్పాలి, పాఠం చెప్పటం ఒక కళ, గురుదేవుల పలుకే బంగారం, బాడీ లాంగ్వేజ్, విషమ పరిస్థితిలో విజ్ఞత, పాఠంతోపాటు నేర్చవలసిన పాఠాలు, ఎందుకు చదవాలి? పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించండి, సమాజ భవిష్యత్ ను నిర్మించేది పాఠశాలే అంటూ మొత్తం పదకొండు ఉప శీర్షికలతో ఆకట్టుకుంటుంది రచన.


తొలి భాగంలో శారీరక వికాసం,మానసిక వికాసం, ప్రజ్ఞా వికాసం, సాంఘిక వికాసం, చింతనా వికాసం, ఉద్వేగ వికాసం, ప్రవర్తనా వికాసం గురించే కాకుండా ఆదర్శ వాదం, ప్రకృతి వాదం, వాస్తవిక వాదం, వ్యవహారిక సత్తావాదం, అస్తిత్వవాదం, మానవతా వాదాలను పరిచయం చేస్తారు రచయిత.

ఇక రెండో భాగంలో ఉపాధ్యాయులు దిక్సూచిలా ఉంటూ ప్రేమతో పాఠం కథల్లా చెప్తూ నిత్య విద్యార్థిలాగా అంకిత భావంతో నీతి నిజాయితీలతో పాఠశాల నిధులు సద్వినియోగం చేస్తూ ఒక ఫ్రెండ్, ఫిలాసఫర్ మరియు గైడ్‌లాగా తార్కిక తత్వం, సానుకూల దృక్పథం, నిరంతర ప్రేరణలతోనే కాకుండా ఎనిమిది రకాల సర్దుబాట్లు కలిగి ఉండాలని చెప్తుంది.

మూడవ భాగం మానవతా లక్ష్యాలు, స్వయం ప్రేరక లక్ష్యాలు, సామాజిక లక్ష్యాలతో పాటుగా మైక్రో టీచింగ్, కథల గురించి, చదువు ఎవరికి భోదించాలి, ఒత్తిడి తగ్గించుకునే విద్య ఎలా నేర్పాలి, కుటుంబ సమస్యలు, పాఠశాల వాతావరణం,, శారీరక, మానసిక ఆరోగ్యం, సమాజం పరీక్ష సమయంలో ఒత్తిడిని జయించటం మున్నగు అంశాలు అవలోకనం చేస్తుంది.

నాలుగో భాగం స్టేజి ఫియర్ గురించి, కొత్త చోట పాఠం ఎలా చెప్పాలి, సందర్భానుసారంగా పిట్ట కథలు, ఉదాహరణలు, సున్నిత హాస్యం, ప్రసంగాలు కాకుండా ఇష్టంగా వినేలా చేయటం గురించి సునిసితంగా వివరిస్తుంది.

ఐదో భాగం పలుకే బంగారం అన్నట్టు గురుదేవుల మాటే మంత్రంలాగా ఆ మాట వేగం, స్వరం, భావం, తీరు, ఎమోషన్, ఉచ్చారణలతో ఉండాలని చెప్పగా, ఆరోభాగం బాడీ లాంగ్వేజ్ గురించి తరగతి గదిలో ఎలా కూర్చోవాలి, ఎలా నిలుచోవాలి తదితరాలు,డేల్ కార్నె సూచనలు చిరునవ్వు, పేరుతో పిలవటం, ఎదుటి వారి మాట పై ఆసక్తి చూపటం, వారి మాట పూర్తిగా వినటం, వారి స్థానంలో ఉండి ఊహించుకోవటం.




ఏడో భాగం ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పరీక్ష లో 20 రకాల బహుళైచ్ఛిక ప్రశ్నలను జవాబులు గుర్తించి మన ఎమోషన్స్ ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం ప్రతీ ఒక్కరూ చేయొచ్చు

చివరిగా మహాత్మ గాంధీ, సర్ సీవీ రామన్, అబ్దుల్ కలాం, వంటి మహనీయుల జీవిత అనుభవాలు అక్కడక్కడా చదువరులకు వజ్రాల్లా మెరుస్తాయి.


## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# జాతీయం - అంతర్జాతీయం

## సేఫ్ స్కూల్స్ డిక్లరేషన్ (ఎస్.ఎస్.డి.) నిబంధనలు అతిక్రమించి బాలికల పాఠశాల పై దాడి చేసి 165 మంది చిన్నారులను పొట్టన పెట్టుకున్న యుద్ధోన్మాది అమెరికా.

అంతర్జాతీయ రాజకీయ ఒప్పందాలను అతిక్రమించి దక్షిణ ఇరాన్ లోని హార్మోజ్ గాన్ ప్రావెన్సిలో ని మీనాబ్ పట్టణంలో గల బాలికల పాఠశాల పై అమెరికా అత్యంత శక్తివంతమైన తోమహక్ క్రూయిజ్ క్షిపణులతో ఫిబ్రవరి 28వ తేదీన దాడి చేసింది. ఈ దాడిలో యుద్ధం అంటే ఏమిటో తెలియని 165 మంది ముక్కు పచ్చలారని చిన్నారులు మృతి చెందారు. మరో 90 మంది వరకు గాయపడ్డారు.

2015లో నార్వే మరియు అర్జెంటీనా ప్రభుత్వాలు ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలతో కలిసి "సేఫ్ స్కూల్స్ డిక్లరేషన్" ను రూపొందించాయి. ఇది యుద్ధ పరిస్థితుల్లో విద్యార్థులను, విద్యాసంస్థలను, విద్యను రక్షించడానికి రూపొందించిన రాజకీయ ఒప్పందము. ప్రపంచ వ్యాప్తంగా అమెరికాతో సహా 123 దేశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. అయినప్పటికీ అమెరికా యుద్ధోన్మాదంతో అంతర్జాతీయ ఒప్పందాలను సైతం ఉల్లంఘించి రక్తదాహమే తప్ప మానవత్వం మచ్చుకైన తనకు లేదని నిరూపించింది.

## అమెరికాలోనూ ఎస్ఐఆర్! వ్యతిరేకుల ఓట్లు తొలగింపుకు ట్రంప్ యోచన. సెనేట్‌లో నిలిచిన బిల్లు.

నవంబర్‌లో జరగాల్సిన మధ్యంతర ఎన్నికలు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇరాన్‌పై మొదలుపెట్టిన యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఇంటా బయట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా ఎన్నికల వ్యవస్థను తమ పార్టీకి అనుకూలంగా మార్చుకునేందుకు ట్రంప్ ఎత్తులు వేస్తున్నారు. "ది హిందూ "కథనం ప్రకారం మనదేశంలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తరహాలోనే అక్కడ కూడా ఓటర్ల వెరిఫికేషన్ చేపట్టాలని యోచిస్తున్నారు. తన వ్యతిరేకుల, వలసదారుల ఓట్లను తొలగించేందుకు కసరత్తు చేస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, యూఎస్ పాస్పోర్ట్ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఐ.డి, యూఎస్ పౌరుడిగా లేదా అక్కడ జీవిస్తున్నట్లుగా జనన ధ్రువీకరణ పత్రం, సైనిక ఐడీలు రుజువులుగా చూపించాలంటుంది. ఈ పద్ధతి అమల్లోకి వస్తే ప్రతి ఎన్నికల్లోను తమ పార్టీ (రిపబ్లికన్స్) యే గెలుస్తుందని ట్రంప్ ధీమా. అయితే ఈ బిల్లు ఇంకా సెనేట్‌లో ఆమోదం పొందవలసి వుంది.



డి. రాము
రాష్ట్ర అధ్యయన కమిటీ సభ్యులు

## నేపాల్ ఎన్నికల్లో కొత్త పార్టీ ప్రభంజనం. భారీ విజయం దిశగా బాలేంద్ర షా పార్టీ.

నేపాల్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో జెన్ జీ మద్దతున్న రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ విజయం దిశగా ముందుకు వెళుతుంది.. 275 సభ్యులు ఉన్న ప్రతినిధుల సభలో 165 మంది సభ్యులు ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు మిగిలిన 110 సీట్లు దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా భర్తీ అవుతాయి. బాలేంద్ర షా పార్టీ 110 స్థానాల్లో ముందంజలో ఉంది. నేపాల్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఇతర పార్టీలు ఏవి పెద్ద ప్రభావాన్ని చూపలేకపోయాయి.

## ఎన్సీఈఆర్టీ వివాదాస్పద పాఠ్య పుస్తకం పై సంపూర్ణ నిషేధం సుప్రీంకోర్టు సిజెఐ ధర్మాసనం ఆదేశం

జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) ప్రచురించిన 8వ తరగతి సాంఘిక శాస్త్రము కొత్త పాఠ్య పుస్తకంపై సంపూర్ణ నిషేధము విధిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వములోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశాలిచ్చింది. "మన సమాజంలో న్యాయవ్యవస్థ "అనే ఈ చాప్టర్లో న్యాయవ్యవస్థలో అవినీతి, భారీగా పెండింగ్ కేసులు, న్యాయాధికారులు, న్యాయ మూర్తుల కొరతను న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను చేర్చారు. ప్రజాస్వామ్యము, రాజ్యాంగము, పౌరుల హక్కుల పరిరక్షణకు న్యాయవ్యవస్థ చేస్తున్న గణనీయమైన కృషిని పాఠ్యాంశంలో చేర్చనేలేదని ధర్మాసనము ఆక్షేపించింది. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలా రూపొందించిన ఈ పుస్తకం తీవ్ర పరిణామాలకు కారణమవు తుందని హెచ్చరిం చింది. ఇది న్యాయ వ్యవస్థ పై ప్రణాళికా బద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. ఆ పుస్తకాలను వెనక్కి తీసుకుంటా మని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్ర ప్రభుత్వం తరఫున క్షమాపణలు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటా మని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన

ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత కోల్పోయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలంటూ భారత పార్లమెంట్ చరిత్రలో మొట్టమొదటిసారిగా అభిశాంసన తీర్మానాన్ని ఇండియా బ్లాక్ పార్టీలు పార్లమెంట్ ముందుకు తెచ్చాయి. పార్లమెంట్ ఉభయ సభలలోను 193మంది ఎంపీలు సంతకాలు చేశారు ఇండియా బ్లాక్‌కి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ సైతం తీర్మానం నోటీస్ పై సంతకాలు చేసింది పలు ఇండిపెండెంట్‌లు కూడా సంతకాలు చేశారు. ప్రతిపక్షాలు తమ ఆరోపణలకు బలము చేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి.

# కొత్త పురస్కారం కావాలి!




పెంటకుప్పల మీద
చెత్తని తొలగిస్తున్న
అతన్ని చూస్తే
ప్రాణాన్ని ఫణంగా పెట్టి
శత్రువుల్ని చెండాడుతున్న
సిపాయిలా కనిపిస్తాడు!
మురిగిపోయిన మరుగును
కనుమరుగు చేస్తున్నప్పుడు
బురదలో పుట్టిన
పంకజమై పరిమళిస్తాడు!
సంధులు, గొందులు
మురికి వాడలు, రహదారులు
ఊడుస్తూ వుంటే
నేల తల్లిని మురిపించే
ముద్దుబిడ్డనిపిస్తోంది!
నీ మురికి నీకే కంపై
ఏవగింపైనప్పుడు
ఊరందరి మాలిన్యాన్ని
కల్మషం లేకుండా కడిగేసేతడు
పర్యావరణానికి పచ్చ జెండా
ప్రగతికి వారథి
జాతికి సారథి!
    కంప్యూటర్లు చదివి
    కాసుల మత్తెక్కి
    కన్నూళ్ళు వొదిలి
    పరాయి గడ్డలపై
    సాగిల పడ్డవారి కంటే
    ఉన్న ఊరికి ఊడిగం చేస్తూ
    పరిశుభ్రతకు పట్టంకట్టే
    వీళ్లే గొప్ప!
దుమ్మనక ధూళనక
చెత్తనకా చెడనకా నిష్కళంకంగా
సమాజాన్ని శుభ్రం చేసే
పారిశుధ్య కార్మికులు
నికార్షైన సేవకి ప్రతిరూపాలు
రంగులు పూసుకుని
పొంగులు చూపి
సోకులు కట్టి
సొమ్ములు చేసుకునే
వెండితెర విలాసులకే కాదు
నంది పురస్కారాలు;
ఊరి కుళ్లిని ఒంటికి పూసుకుంటూ
నిత్యం దుర్గంధంలోనే వుంటూ
అందులోనే బ్రతుకు వెతుక్కుంటూ
శుభ్రతను అందించే
కార్మికులకీ కావాలి...
ఒక కొత్త పురస్కారం...!

# నా కంచంలో విషం కక్కకండి!






**గౌరవనీయులైన ప్రవచనకర్త గారికి,**

నేను ఒక పేద బిడ్డను. పొద్దున్నే మా అమ్మ కూలి పనులకు, నాన్న పొలం పనులకు వెళ్తే... ఖాళీ కడుపుతో, పుస్తకాల సంచి తగిలించుకుని బడికి వెళ్లే వేలాదిమంది పిల్లల్లో నేనూ ఒకడిని. మీరు ఇటీవల మా 'మధ్యాహ్న భోజనం' గురించి, మాకు పెట్టే 'గుడ్డు' గురించి చేసిన వ్యాఖ్యలు విని నా గుండె తరుక్కు పోయింది. అందుకే ఈ లేఖ రాస్తున్నాను.

**అయ్యా!**

"పిల్లలకు భోజనం పెట్టడమేంటి? వాడు చదువుతాడా, శోభనం పెళ్లికొడుకులా మంచమెక్కి కూర్చుంటాడు" అని మీరు అన్నప్పుడు... మీకు మా ఆకలి కనిపించలేదా? లేక మా ఆకలిని అవహేళన చేసే అహంకారమా?

**మీకు కొన్ని నిజాలు చెప్పాలి...**

మేము బడికి వచ్చేది కేవలం చదువు కోసం మాత్రమే కాదు, ఆ ఒక్క పూట మా కడుపు నిండుతుందనే ఆశతో కూడా. కడుపులో ఆకలి 'మండుతుంటే అక్షరాలు మెదడుకు ఎక్కవు. మాకు పెట్టే ఆ ఒక్క గుడ్డు మా దేహానికి బలాన్ని, రేపటి మీద నమ్మకాన్ని ఇస్తుంది.

దప్పళం, నెయ్యి, వంకాయ వేపుడు అంటూ నోరూరించే వంటకాల గురించి ప్రవచనాలు చెప్పే మీకు... ఒక్క పూట నీళ్ల చారు, ముతక అన్నం తింటేనే 'శోభనం మంచం' గుర్తొచ్చిందా? మరి వేల రూపాయల ఫీజులు కట్టి, పంచభక్ష్య పరమాన్నాలు తింటూ కార్పొరేట్ స్కూళ్లలో చదివే సంపన్న వర్గాల పిల్లల గురించి మీరెందుకు ఇలాంటి మాటలు అనరు?

తరతరాలుగా రాజుల దగ్గర, జమీందార్ల దగ్గర అగ్రహారాలు, భూదానాలు, తిండి, బట్టలు ఉచితంగా పొంది చదువుకున్న చరిత్ర మీది కదా! మరి ఈ రోజు కష్టజీవుల బిడ్డలకు ప్రభుత్వం ఒక పూట అన్నం పెడితే మీ కడుపు ఎందుకు మండు తోంది?

మాకు అర్ధమవుతోంది... మీరు కక్కేది మాటలు కాదు, విద్వేషం. మేము చదువుకుంటే మీకు సేవ చేసేవారు ఉండరనే భయం మీది. మేము జ్ఞానవంతులమైతే మీ అబద్ధాలను, మీ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తామనే ఆందోళన మీది. రాజ్యాధికారంలో, ఉద్యోగాల్లో మేము వాటా అడుగుతామనే భవిష్యత్తు మీకు కనిపిస్తోంది. అందుకే మా కంచంలో విషం కక్కుతున్నారు.

రాముడు మాంసం తిన్నాడని చెప్పే మీ నోరు... పేద పిల్లలు గుడ్డు తింటే ఎందుకు విరుచుకుపడుతోంది? ఇది కేవలం ఆహారం మీద విమర్శ కాదు, కింది కులాల పిల్లలు చదువుకోకూడదనే మీ లోపలి కసి.

**చివరిగా ఒక్క మాట...**

మీరు చెప్పే నీతి శాస్త్రాల కన్నా, మా ఆకలి తీర్చే అన్నం గిన్నె గొప్పది. మీ విద్వేషపు మాటలు మా చదువును ఆపలేవు. మేము చదువుకుంటాం...మీలాంటి వారి అహంకారాన్ని ప్రశ్నించేందుకైనా మేము గొప్పగా ఎదుగుతాం. కనీసం ఇప్పటికైనా ఆకలిని గౌరవించడం నేర్చుకోండి.

ఆకలిని భరిస్తూ అక్షరాన్ని ప్రేమిస్తున్న...

ఇట్లు
ఒక పేద విద్యార్థి

# యుద్ధమా? పోరాటమా? ఏది అవసరం?



రెడ్డి మోహనరావు
యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి

**యుద్ధం:** బలవంతుడు తన బలాన్ని పెంచుకునేందుకు ఇతరులపై చేసేది.
**పోరాటం:** బలవంతుడు చేసిన దాడి వలన కోల్పోయిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందటానికి, హక్కుల రక్షణ మరియు సాధనకు ప్రజలు చేసేది.

**మనుగడ కోసం పోరాటం:-**

జీవి మనుగడకు మూలం పోరాటం. అతి చిన్న క్రిమి సహితం తన ఉనికిని కాపాడుకోవడం పర్యావరణంతో పోరాటం చేస్తుందని సైన్స్ నిరూపించింది. మనిషి పోరాటం తల్లి గర్భంలో ప్రారంభ మవుతుంది తన అవసరాల కోసం,ఉనికి కోసం ప్రకృతితో, చుట్టూ ఉన్న సమాజంతో పోరాడుతూ ఉంటాడు. పోరాటం వలన హక్కుల సాధన, పనికి తగిన వేతనం, పని చేసే చోట రక్షణ తదితర సౌకర్యాలు సాధ్యపడ్డాయి.

**పోరాటాల అవసరం:-**

**పోరాటం వికాసం వైపు, యుద్ధం వినాశనం వైపు దారితీస్తాయి.** ప్రజలు,ఉద్యోగులు తమ హక్కులకు భంగం కల్గినప్పుడు, శ్రమకు తగిన విలువ లభించనప్పుడు, రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నప్పుడు, మతోన్మాద శక్తులు దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు, నిరుద్యోగం పెరుగుతున్న సందర్భంలోనూ, వ్యక్తుల స్వేచ్ఛకు భంగం వాటిల్లే తరుణంలో పోరాటం అనివార్యం.

నేటితరం తన బాధ్యతను గుర్తుఎరిగి సామాజిక చైతన్యం కలిగి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కులను పోరాటంతో సమ్మిళితం చేస్తూ వర్తమానంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కార కోసం పోరాట పటిమ కలిగి ఉండడం చాలా అవసరం. మార్క్స్ మహనీయుడు చెప్పినట్లు "పోరాడితే పోయేది బానిస సంకెళ్లు మాత్రమే".

**పోరాటానికి కావాల్సింది:-**

వర్తమాన రాజకీయ, ఆర్థిక పరిణామాలను అవగాహన చేసుకుంటూ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి, సమాజంలో జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తూ, అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రజలను ఐక్యం చేయడం, సమస్యకు పరిష్కార మార్గాలను చూపించడం అవసరం. నాయకునికి త్యాగము, తెగువ, అవసరం. అందర్నీ నిర్ణయాల్లో భాగస్వాములను చేయడం ద్వారా పోరాటం విజయవంతం అవుతుంది.

**యుద్ధం ఎందుకు వస్తుంది:-**

కామ్రేడ్ స్టాలిన్ **"యుద్ధానికి మూలం సామ్రాజ్యవాదం, యుద్ధం నివారించాలంటే సామ్రాజ్యవాదమును అంతం చేయాలి"** అని చెప్పారు.

**పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో పడినప్పుడు యుద్ధాలు వస్తాయి.** వనరులపై నియంత్రణ, మార్కెట్ల విస్తరణ, పెట్టుబడుల పరిరక్షణ ఇవి యుద్ధానికి ప్రధాన కారణాలు. యుద్ధం వల్ల విజయం రావచ్చు కానీ శాంతిని స్థాపించడం సాధ్యం కాదు.ద్వేషం, అహంకారం, ప్రతీకారేచ్ఛ వల్ల యుద్ధాలు వస్తాయి. నిజమైన విజయం ధర్మం, క్షమ, శాంతితో సిద్ధిస్తుందని మహాభారతంలో చెప్పబడింది. యుద్ధం ద్వారా శాంతిని స్థాపిస్తానని చెప్పే(ట్రంప్) మాటలు అహంకారానికి నిదర్శనం.

**యుద్ధం వల్ల నష్టాలు:-**

యుద్ధం వలన ధన, ప్రాణ నష్టం ఉంటుంది. లక్షలాది మంది ప్రజలు బలవుతున్నారు. మొదటి ప్రపంచ యుద్ధం (1914-1919) కాలంలో 1.6 కోట్ల మంది మరణిస్తే, సామాన్య ప్రజలకు 60 లక్షలు ఆస్తి నష్టం. సుమారు 200 బిలియన్ డాలర్లు. రెండవ ప్రపంచ యుద్ధం (1939 -1945) కాలములో 7కోట్ల మంది మరణిస్తే అందులో సామాన్య ప్రజలు 2కోట్లు ఆస్తి నష్టం సుమారు ఒక ట్రిలియన్ డాలర్లు. అంతేకాక లక్షలాదిమంది పొట్ట చేతపెట్టుకొని తమ దేశాలను వదిలి ఇతర దేశాల్లో శరణార్థులుగా మారారు. గాజా యుద్ధం, పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ యుద్ధంలో శరణార్థుల సమస్య ఉత్పన్నమైంది ఈ మధ్యకాలంలో వరుసగా జరుగుతున్న యుద్ధాలు వలన అనేక దేశాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం,పేదరికం, నిరుద్యోగము, ధరలపెరుగుదల వంటి సమస్యలతో సతమత మవుతున్నాయి. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం వల్ల చమురు కొరతతో చాలా దేశాలు లాక్ డౌన్ ప్రకటించాయి.

**నేటి యుద్ధాల పైన మన ఆలోచన:-**

ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో వేలు పెట్టే విధానం ఇక ఉండదని, ఏడు యుద్ధాలను ఆపింది నేనేనని నోబుల్ శాంతి బహుమతి నాకే వస్తుందని ఆశపడి అప్రకటిత పెద్దన్న పాత్రను పోషిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శాంతిస్థాపన పేరుతో ఆ దేశంలో జరుగుతున్న నిరసనలను పరిగణలోకి తీసుకోకుండ, శాంతి స్థాపన, ఆ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే నెపంతో ఐక్యరాజ్యసమితి గాని, అంతర్జాతీయ చట్టాలు గాని, నిబంధనలుగాని అమలు చేయకుండా వెనిజులా అధ్యక్షుడు మదురోను కిడ్నాప్ చేయడం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీను కుటుంబ సభ్యులతో సహా హతమార్చడం వంటి చర్యలు యుద్ధానికి తావు తీసే సామ్రాజ్య వాద చర్యలు. బంగ్లాదేశ్, శ్రీలంకలో పాలకుల అన్యాయాలను ఎదిరిస్తూ ప్రజా పోరాటం జరిగింది ఈ పోరాటం ద్వారా శాంతిస్థాపన జరిగింది. నేటి యుద్ధాల ప్రభావం మనదేశంలో ధరల పెరుగుదలకు కారణమై సామాన్య మధ్యతరగతి ప్రజలు, భయాందోళనతో బ్రతకాల్సి వస్తుంది.

ఐక్యరాజ్యసమితి చెప్పినట్లు మతం,జాతుల పేరిట సృష్టించబడిన విద్వేషాలు యుద్ధానికి దారితీస్తాయి. ఐక్యరాజ్యసమితి అన్ని పక్షాల దాడులను ఖండిస్తూ, తక్షణ యుద్ధవిరమణ, డిప్లొమసీ, అంతర్జాతీయ చట్టాల పాటింపు, పౌరుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ ఐక్యరాజ్య సమితి కేవలం ప్రకటనలు, ఖండనలు వరకే పరిమితం అయ్యింది. మెజారిటీ సభ్యదేశాలు తీర్మానాలను పాటించేలాగా ఉండాలి ప్రజాస్వామీకరణ జరగాలి. యుద్ధాలను నివారించే క్రియాశీలక పాత్ర పోషించాలి.

ప్రపంచ దేశాలు ఎటువంటి అసమాన రాజకీయాలకు, జాతుల ఘర్షణకు తావివ్వకుండా సమన్యాయం పాటించాలి.మన దేశం పశ్చిమ ఆసియా దేశాల్లో శాంతి స్థాపించడానికి చురుకైన పాత్ర పోషించాలి ప్రజల సహకారంతోనే శాంతిస్థాపన సాధ్యమవుతుంది. ప్రజలందరూ ప్రపంచ శాంతికై నడుం బిగించాలి మనం ఇందులో ప్రముఖ పాత్ర వహించాలి.



# మేధావులు గొంతు విప్పకపోతే...

సామ్రాజ్యకాంక్ష, వ్యాపారం, ముడిసరుకు, రాజ్య విస్తరణ, జాత్యహంకారంతో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలు అన్నిటికీ నష్టమేనని యుద్ధాన్ని తక్షణం నిలుపుదల చేయకపోతే ప్రపంచం సర్వనాశనం అయిపోతుందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో జరిగిన అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో "అమెరికా యుద్ధోన్మాదం-ప్రపంచ పరిణామాలు" అంశంపై వి.రాంభూపాల్ స్మారకోపన్యాసం చేసారు.

ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ ప్రారంభించిన యుద్ధం గత 23 రోజులుగా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధాన్ని ఎప్పుడు ముగిస్తారో? ఎవరు ముగిస్తారో? తెలియని, అంతులేని ప్రశ్నగా మారింది. ఇటీవల 12 యూరప్ దేశాలు సమావేశమై యుద్ధాన్ని ముగించమని ఇరాన్‌ను వేడుకున్నాయి. యుద్ధం ప్రారంభించిన వారిని కాకుండా బాధితదేశాన్ని యుద్ధం ముగించ మని వేడుకోవడం ఒక విచిత్రమైన పరిస్థితి. యుద్ధం ప్రారంభించిన వాళ్లు యుద్ధం ముగిసిపోతుందని చెబుతున్నారు. కాని, యుద్ధంలో నష్టపోతున్న దేశం మాత్రం యుద్ధాన్ని ఆపివేయడానికి షరతులు పెడుతోంది. యుద్ధాన్ని ఆపేయాలంటే ఇప్పటివరకు జరిగిన యుద్ధ నష్టాన్ని అమెరికా భరించాలని, భవిష్యత్తులో ఇంకెప్పుడూ తమ మీదకు యుద్ధానికి రానని అమెరికా హామీ ఇవ్వాలని, తాము నిర్మించు కుంటున్న అణుకేంద్రాల జోలికి అమెరికా రాకూడదని అలాంటి పరిస్థితుల్లో మాత్రమే యుద్ధాన్ని విరమిస్తామని ఇరాన్ షరతులు పెట్టింది.

సామ్రాజ్యవాదం కొత్తపదం కాదు. సామ్రాజ్యం అంటే ఒక పరిమిత ప్రాంతంలో ఉండే రాజ్యం. తన ఇరుగుపొరుగున ఉండే రాజ్యాలను అక్రమించుకుని విశాలమైన రాజ్యాన్ని నిర్మించు కోవడం అని చరిత్ర చెబుతుంది. ఆధునిక ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందే క్రమంలో రాజ్య విస్తరణ అంటే సరుకులు అమ్ము కోవడం కోసం ముడిసరుకుల కోసం వివిధ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం తద్వారా సరుకులను ఉత్పత్తి చేసి వాటిని అమ్ముకుని సంపద పోగేసుకోవడంగా మారింది.

గత రాజ్యాలన్నీ ఒక భూభాగాన్ని అక్రమించడానికి, తమ రాజ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తే ఆధునిక పెట్టుబడిదారీ సమాజంలో సామ్రాజ్యవాదమంటే సరుకుల అమ్మకం కోసం, ఆ సరుకుల తయారీకి అవసరమైన మనుషుల కొరకు, ముడి పదార్థాల కొరకు ఇతర దేశాలను అక్రమించుకుని తమ వలసలుగా మార్చుకోవడం. 17వ శతాబ్దంలో ప్రారంభమైన ఈ సామ్రాజ్యవాదం 20వ శతాబ్దం వరకు కొనసాగింది.

1601లో ఇంగ్లాండ్‌కు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ మన దేశానికి వ్యాపారం కోసం వచ్చింది. 1601 నుండి 1750 వరకు దాదాపు 150 సం॥లు మన రాజరిక వ్యవస్థకు లొంగి వ్యాపారం చేస్తూ మార్కెట్లను నిర్మించుకుంది. అవకాశం చూసి దేశాన్ని అక్రమించుకుంది. ఇదే విధంగా బ్రిటన్, ఫ్రాన్స్, పోర్చుగల్ వంటి దేశాలు అనేక దేశాలను తమ వలసలుగా మార్చుకుని మార్కెట్లు ఏర్పరచుకున్నాయి.

కొన్ని దేశాలకు ఎక్కువ మార్కెట్లు ఉండడం, కొన్ని దేశాలకు మార్కెట్లు లేకపోవడంతో మార్కెట్లను అక్రమించుకోవడంలో పోటీ పడిన కారణంగా మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. రాజ్య విస్తరణ, వ్యాపారం, పెట్టుబడులు, సరుకుల అమ్మకాలు, ఉత్పత్తిని పెంచుకోవడం, ముడి పదార్థాలను దోచుకోవడం వీటి ఉద్దేశ్యం.

రెండవ ప్రపంచ యుద్ధంలో సామ్రాజ్యవాదానికి మితవాదం, జాతీయవాద జాత్యహంకారం తోడయ్యాయి. దురాక్రమణ మార్కెట్ల కోసమే కాదు, మతం, జాత్యహంకారంతో వలసలను అక్రమించు కునేందుకు జరిగింది. ఈ యుద్ధం ఎంత వినాశనంవైపు నడిపిందో మనకు తెలుసు. 1945 ఆగస్టు 6,9 తేదీల్లో జపాన్ నగరాలైన హిరోషిమా, నాగసాకిలపై అమెరికా అణుదాడి చేసి లక్షలమందిని పొట్టన పెట్టుకుంది.

ఈ రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఇప్పటివరకు మరో ప్రపంచ యుద్ధం రాలేదు. "ఒకవేళ మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే! నాలుగవ ప్రపంచ యుద్ధానికి కత్తులు, రాళ్లు తప్ప ఏ ఆయుధాలు ఉండవు" అని ఐనస్టీన్ ఏనాడో చెప్పారు. మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే ప్రపంచమంతా స్మశాన స్థలంగా మారిపోతుంది. మళ్లీ ఆటవిక రాజ్యంనుండి మానవ సమాజం ప్రారంభమవుతుంది అని దాని అర్థం. మూడవ ప్రపంచ యుద్ధం వినాశనంవైపు నడుపు తుందా? లేక పరిమిత ప్రాంతాలలో జరిగి ముగింపు దశకు వస్తుందా? వేచి చూడాలి.

మొదటి రెండు ప్రపంచ యుద్ధాలలో అతి తక్కువ పాత్ర ఉన్న అమెరికా, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ సూపర్ పవర్‌గా మారింది. మిలిటరీ ఆధిపత్యంతో బాటు డాలర్ ఆధిపత్యం కూడా కొనసాగితేనే తనకు ప్రపంచం దాసోహమవుతుందని భావించింది. అందుకే ప్రపంచంలో ఎక్కడ ఏ వాణిజ్య ఒప్పందం జరిగినా తన డాలర్ ఆధారంగా జరిగేటట్లుగా చూసుకుంది. ఇందుకు WTO, GATT, IMF, ప్రపంచ బ్యాంకులను ఉపయోగించు కుంది. మేధోవలసలను ప్రోత్సహించింది. అమెరికా ఒక దేశంకాదు ప్రపంచ జాతుల సమ్మేళనమది. ప్రపంచంలో ఏ మూల సంపద, విజ్ఞానం ఉన్నా తన వశం చేసుకుంటుంది. అందుకే డాలర్‌కు ఆధిపత్యం ఏర్పడింది. ఈ ఆధిపత్యంతోనే సోవియట్ ఏర్పడిన తరువాత సోషలిజాన్ని బూచిగా చూపి మిగిలిన పెట్టుబడిదారి దేశాలను తనవైపుకు తిప్పుకుంది. ప్రచ్ఛన్న యుద్ధానికి నాంది పలికింది.

డాలర్ ఆధిపత్యాన్ని ముందుకు తీసుకుపోవాలంటే సైనిక బలాన్ని ఋజువు చేసుకోవాలి. అందుకే ఏ రెండు దేశాల మధ్య యుద్ధం జరిగినా జోక్యం చేసుకుంది. 1990లో ఇరాక్, కువైట్‌ల మధ్య జరిగిన యుద్ధంలో జోక్యం చేసుకుని, కువైట్‌కు మద్దతుగా ఇరాక్‌పై దాడి చేసింది. దీనివెనుక కారణం కువైట్‌ను రక్షించడం కాదు. గల్ఫ్ ఆయిల్ మొత్తాన్ని తన గుప్పెట్లోకి తెచ్చుకోవడం.

సోవియట్ కుప్పకూలిన తరువాత తన అసలు రూపాన్ని ప్రదర్శించింది. అనేక దేశాలను తన గుప్పెట్లోకి తెచ్చుకుంది. 80 దేశాలలో 175 సైనిక స్థావరాలను ఏర్పాటు చేసింది. 150 దేశాలలో 6,59,504మంది స్వంత సైనికులను నియమించుకుంది. గల్ఫ్ దేశాలన్నిటిలో తన సైనిక స్థావరాలను ఏర్పరించింది.

ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయిల్ కలిపి ఇరాన్ మీద దాడి చేయడం, ప్రతిగా ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాల మీద దాడి చేయడం చూస్తున్నాం. గల్ఫ్ దేశాలలో తనకు వ్యతిరేకంగా ఉన్న ఇరాన్‌ను అక్రమించడం ద్వారా మొత్తం ఆయిల్‌పై తన పట్టు పెంచుకోవడమే అమెరికా అసలు లక్ష్యం.

సోవియట్ కూలిపోయిన తర్వాత యూరప్ దేశాలు యూరోపియన్ కూటమిని ఏర్పాటు చేసాయి. "యూరో" కరెన్సీ ద్వారా వ్యాపార లావాదేవీలు మొదలుపెట్టాయి. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి సవాలుగా మారడంతో యూరోపియన్ కమిటీ నుండి బ్రిటన్‌ను విడదీసి యూరో కరెన్సీకి చెక్ పెట్టింది. ఇప్పుడు చైనా నేతృత్వంలో షాంఘై కూటమి కొత్త కరెన్సీని సృష్టించి ఈ మార్చి 31 తర్వాత మార్కెట్లోకి వదలబోతోంది. ఇది అమెరికా మార్కెట్‌కు పెద్ద సవాలుగా మారబోతోంది.

ట్రంప్ ఒక దేశ అధ్యక్షుడే కాదు, కంపెనీల అధిపతి, వ్యాపారాల అధినేత, ప్రపంచ సామ్రాజ్యవాదుల ప్రతినిధి కూడా. ట్రంపు వ్యవహారశైలి ఒక్కోసారి మనకి అపరిపక్వంగా కనిపిస్తుంది. కాని, దీనివెనుక అమెరికన్ పెట్టుబడుదారుల వ్యూహాలు ఉన్నాయి. ఇటీవల ద్రవోల్బణం కారణంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఇదే సమయంలో అమెరికాకు వ్యతిరేకంగా కొత్త కూటములు ఏర్పడి డాలర్ గుత్తాధిపత్యానికి గండి ఏర్పడింది. అందుకే, డాలర్ ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు అమెరికా యుద్ధాలు ప్రారంభించింది.

ఫిబ్రవరి 3వతేదీ తెల్లవారుజామున వెనుజులాపై దాడిచేసి దాని అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను నిర్బంధించి తీసుకెళ్లి పోయింది. ఇప్పుడు వాళ్లని ఏ కోర్టులో విచారిస్తారో? ఏ ప్రాంతంలో దాచిపెట్టారో కూడా ప్రపంచానికి తెలియకుండా చేసింది. అదే విధంగా ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయిల్‌తో కలిపి ఇరాన్‌పై దాడిచేసి బాంబులు వర్షం కురిపించి ఇరాన్ అధ్యక్షుడు అయితుల్లా ఖమేనీని, అతని కుటుంబ సభ్యులను దారుణంగా హతమార్చింది.

ప్రపంచంలో అత్యంత అప్పుల్లో కూరుకుపోయిన దేశం ఉక్రెయిన్. అలాంటి ఉక్రెయిన్ 3 సం॥ల నుంచి నిరాటకంగా రష్యాతో యుద్ధం చేస్తూనే ఉంది. దానికి కారణం అమెరికా ఉక్రెయిన్‌కు అప్పు, ఆయుధాలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. రష్యా చమురు వ్యాపారాన్ని దెబ్బతీయడంతో బాటు ఉక్రెయిన్‌లో ఉన్న సహజ వనరులపై పట్టు సాధించడమే దాని లక్ష్యం.

అమెరికా ఇరాన్‌పై చేస్తున్న యుద్ధంవల్ల ప్రపంచంలో చమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గతంలో మన ప్రధాని ఇరాన్ మైత్రి గురించి ఎంతో గొప్పగా వర్ణించారు. అలాంటి ఇరాన్ మీద ఇజ్రాయిల్, అమెరికా బాంబులు వర్షం కురిపించి 160మంది విద్యార్థినులను పొట్టన పెట్టుకుంటే కనీసం నోరు విప్పి ఖండించడం లేదు. ఆపరేషన్ 'సింధూర్' తనవల్లే ఆగిపోయిందని ట్రంప్ 27సార్లు చెప్పాడు. కాని, మోడీ ఒకసారి కూడా దాన్ని ఖండించలేదు. ఇప్పుడు ఇరాన్‌పై జరుగుతున్న దాడిని కూడా ఖండించడం లేదు. పైగా బిజెపి, దాని అనుబంధ సంస్థలన్నీ ఇజ్రాయిల్, అమెరికాలకు మద్దతు పలుకుతున్నాయి.

ఇప్పుడు యుద్ధ ప్రభావం ప్రపంచంలో అన్ని దేశాల మీదా పడింది. చమురు బ్యారల్ ధర 120 డాలర్లకు చేరుకుంది. చిన్న చిన్న దేశాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి. మన దేశంపై కూడా యుద్ధ ప్రభావం పడింది. యుద్ధ ప్రభావంతో అరటిపళ్ళు, మామిడి పండ్లు, ఉప్పాడ చీరలు, కనకాంబరాలు, కోడిగుడ్లు, రొయ్యలు ఎగుమతులు తగ్గిపోయాయి. ఎరువులు దిగుమతి తగ్గిపోయింది. వంటింటి గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఫలితంగా జిడిపి 5%కి తగ్గిపోయింది.

ఇండియాకు వచ్చే 40% ఆయిల్ హార్మోజ్ జలసంధి ద్వారానే వస్తోంది. ఇరాన్‌తో మన మిత్రత్వం సరిగ్గా ఉంటే చైనా లాగా చౌకగా గ్యాస్, ఆయిల్ దొరికేది. యుద్ధం ఇంకా జరిగితే పెట్రోలు, ఎరువులు రేట్లు కూడా పెరిగే అవకాశం ఉంది. మన ఎగుమతులు బాగా తగ్గి దేశ జిడిపి మరింత తగ్గే ప్రమాదం ఉంది.

ఒకవేళ యుద్ధంలో తాను ఓడిపోతానని ఇరాన్ భావిస్తే అది ఆత్మహుతి దళంగా తయారై గల్ఫ్ దేశాలలో మొత్తం చమురు బావులను ధ్వంసం చేసేస్తుంది. అప్పుడు ఆయిల్‌కు తీవ్రకొరత ఏర్పడుతుంది. అంతేకాదు, సముద్ర జలాలలో నిర్మితమై ఉన్న డేటా నెట్‌వర్క్‌ను సైతం నాశనం చేస్తుంది. అదే జరిగితే ప్రపంచమంతా అనేక కష్టాలపాలవుతుంది.

కాబట్టి, ప్రపంచంలో జరుగుతున్న ఈ యుద్ధ పరిణామాల గురించి మేధావులు మాట్లాడాలి. మనం కూడా మాట్లాడాలి, చర్చించాలి, విషయాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలి.

# అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సభ



యుటియఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సభ కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో జరిగింది. ముందుగా ఏలేశ్వరంలో నూతనంగా నిర్మించిన యుటియఫ్ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకం సభ్యులకు ఉచిత "ఆరోగ్య పరీక్షల శిబిరం" ప్రారంభించారు. యుటియఫ్ కార్యాలయం నుండి వర్ధంతి సభ వేదిక వరకు 2 కి.మీ. మేర "సామ్రాజ్యవాదం నశించాలి – యుద్ధం నిలిపివేయాలి – ప్రపంచశాంతి కాపాడాలి" అంటూ వందలాదిమంది ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించారు.

**రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు** వర్ధంతి సభను ప్రారంభిస్తూ వెనెజులా అధ్యక్షుడు మదురో ఆయన భార్యను అమెరికా నిర్ధాక్షణ్యంగా అర్ధరాత్రి కిడ్నాప్ చేసి ఎత్తుకుపోయింది. సామ్రాజ్య



వాదంతో బాంబులు వర్షం కురిపించి ఇరాన్ అధ్యక్షుడు ఖమేనిని అతని కుటుంబ సభ్యులను అమానుషంగా చంపేసింది. ఇండియా ఎగుమతులపై ట్యాక్సులు విధించింది. రష్యా వద్ద ఆయిల్ కొనుక్కో వద్దని ఆంక్షలు విధించింది. ఇప్పుడు కొనుక్కో మంటోంది.

మన దేశం కూడా అమెరికా చేసే ఆకృత్యాలకు వత్తాసు పలుకుతోంది. ఇలాంటి విషయాలను మనం సమగ్రంగా తెలుసుకొని అవగాహన చేసుకుని సామాన్యులను వీటి పట్ల జాగరూకత చేయాల్సిన అవసరం, బాధ్యత మన అందరిమీద ఉంది. ఈ దేశంలో ఇంకా నూటికి 60 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో 199 దేశాల పట్టీలో పౌష్టికాహారాన్ని అందించడంలో 125 వ స్థానంలో మనం ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు, బడా పారిశ్రామికవేత్తలకు 15 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను రద్దు చేసింది. ఇదంతా పేదల కష్టార్జితం.

2014లో 17వేల కోట్ల రూపాయలు ఉండే అదాని సంపద ఇవేళ 1 లక్ష 40వేల కోట్లకు చేరింది. పేద పిల్లల మధ్యాహ్న భోజన పథకం గురించి, గుడ్డు గురించి గరికపాటి వ్యంగ్యంగా మాట్లాడటం చాలా బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకి వాస్తవాలు చెప్పడం లేదు. ఈ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30వేల కోట్ల రూపాయలు బకాయిల పడి ఉంది. ఎన్ని ఉద్యమాలు చేసినా స్పందించడం లేదు. ఎప్పుడు ఇస్తారో రోడ్‌మ్యాప్‌ను కూడా ప్రకటించడం లేదు.

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్** యుటిఎఫ్ హక్కులను కాపాడుకోవడంతో బాటు సామాజిక స్పృహతో, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించే బాధ్యతను కూడా తీసుకుంది. దీనిలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను మొదలు పెట్టింది. కర



పత్రాలు, గోడ పత్రికలు, ఆవాస ప్రాంతాల్లో ఉపాధ్యాయుల ప్రచారం ద్వారా దీన్ని విజయవంతం చేయాలి. ఉపాధ్యాయులంతా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో మరింత ఉత్సాహంగా పాల్గొని ఎన్రోల్మెంట్ పెంచాల్సిన నైతిక బాధ్యత తీసుకోవాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం 9652 మోడల్ ప్రైమరీ స్కూళ్ళు ఏర్పాటు చేసి, కొత్తగా 779 హైస్కూళ్ళు అప్‌గ్రేడ్ చేసింది. 117 జీవో రద్దు, 3-4-5 తరగతుల హైస్కూల్ విలీనాల నిలుపుదల చేసినప్పటికీ సరైన విధానాలు అవలంబించక పోవడంతో రోజు రోజుకి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోతోంది. గత ప్రభుత్వంలో ఏడాదికి రెండు లక్షల చొప్పున ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వస్తే ఈ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిలో మూడు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. కోవిడ్ ముందు ప్రభుత్వ పాఠశాలల్లో 46 లక్షల మంది విద్యార్థులు చదువుతూ ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 31న్నర లక్షల మందికి పడిపోయింది. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కూడా తగినంత ఉపాధ్యాయ సంఖ్య లేకపోవడంతో కనీసంగా ఉండే విద్యార్థుల సంఖ్య 45 నుంచి 35కి తగ్గిపోతోంది. 4730 ప్రాథమిక పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తూ ఉన్నాయి. మనం ఈ విషయాన్ని కానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య 20 లక్షలు తరువాత 10 లక్షలకి చేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్ల తర్వాత 16 వేల పోస్టులతో డీఎస్సీ పరీక్ష పెట్టి మెగా డీఎస్సీ అని పేరు పెట్టింది. అందులో 1000 పోస్టులు భర్తీ కానే లేదు. జాబ్ క్యాలెండర్లో 3600 పోస్టులు చూపించటం హాస్యాస్పదం. అదీ అక్టోబర్‌లో అంటే వచ్చే ఏడాదికి పోస్టులు భర్తీ చేస్తారన్నమాట. మార్చి 24 నుంచి దశల వారీగా ప్రభుత్వ మీద జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా రణభేరి 3.0ని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని

విజయవంతం చేయాలి. జెమిలి ఎన్నికల ముందు అంటే 2029కి కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ఇచ్చేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ఇలా జరిగితే ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా చాలా నష్టపోతారు. మరోవైపు ప్రశ్నలకు డిఏలు, పిఆర్‌సిలు కలపకుండా దీర్ఘకాలం స్థిరమైన ఒకటే పెన్షన్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వాల ఆలోచన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవాలి.

2004 ముందు నోటిఫై అయి తర్వాత అపాయింట్ అయిన 11,500మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 జారీచేసినా మన రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టబోతున్న ఆర్థిక ప్రమాదాలను తప్పించుకోవటానికి ఉపాధ్యాయులంతా రణభేరి 3.0లో పాల్గొని విజయవంతం చేద్దాం. ఏప్రిల్ 28న చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో ఉవ్వెత్తున పాల్గొందాం! వచ్చే ఏడాది జరగనున్న ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణ-గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు రెండు సీట్లను పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం!

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు** మనము 80% గ్యాస్, పెట్రోల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. వీటి మీద ట్రంపు టాక్స్‌ల పెత్తనం ఏమిటి ఆలోచించాలి. అమెరికా టాక్స్‌ల రూపంలో వివిధ దేశాల్ని ఇబ్బంది పెట్టడానికి కారణాలు డాలర్ విలువ రోజు రోజుకు తగ్గిపోవడమే. ఇటీవల కాలంలో అమెరికాలో ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోయి, ఎగుమతులు మందగించి దిగుమతులు పెరుగుతున్నాయి, ఇది అమెరికాను ఆర్థిక ఇబ్బందుల్లో పడేస్తోంది. భారత్ అమెరికాకి చేసిన ఎగుమతులకు సుంకాలు కడుతోంది. కానీ అమెరికా భారత దేశానికి చేసే ఎగుమతులకు ఎలాంటి టాక్సులు లేవు.ఇది చాలా అన్యాయం. బ్రెజిల్‌లో కాఫీ పంట ఎక్కువగా పండుతుంది బ్రెజిల్ విదేశాలకు కాఫీ ఎగుమతి చేస్తే ఆ దేశం మీద అమెరికా 50% పన్నులు విధించింది. అలాగే చైనా వాణిజ్యం మీద కూడా అమెరికా 240 శాతం పన్నులు వేసింది. సిలికాన్ లాంటి రేర్ ఎర్త్ మెటల్స్ అమెరికా చైనా నుండి దిగిమతి చేసుకుంటుంది. అమెరికాలో ఉండే వ్యాపారవేత్తలంతా ట్రంప్ దగ్గరికి వెళ్లి ఈ విషయాన్ని గుర్తు చేశారు. ఇది భవిష్యత్తులో అమెరికాకి చాలా నష్టం చేకూరుస్తుందని వివరించారు. వెంటనే ట్రంప్ పన్నుల శాతాన్ని 45కు తగ్గించారు. జిఏటిటి, డబ్ల్యూటీవో, ఐఎంఎఫ్ ద్వారా అమెరికా విదేశీ వ్యాపారాల మీద సుంకాల విధించి పబ్బం కడుక్కోవడానికి ప్రయత్నిస్తోంది.



Make America Great Again (MAGA) నినాదంతో అధికారం లోకి మళ్లీ వచ్చిన ట్రంప్ ప్రపంచంలో అనేక దేశాలపై అనేక దుశ్చర్యలకు పాల్పడుతున్నాడు. ఇటీవల అమెరికాతో భారతదేశం జరుపుకున్న వాణిజ్య ఒప్పందాలు భవిష్యత్తులో ఇక్కడ రైతులకు తీవ్ర నష్టాలు చేకూరుస్తాయి.

గతంలో రష్యా ఆయిల్ కొనుగోలు చేయొద్దని అమెరికా మనల్ని హెచ్చరించింది. హోర్ముజ్ జల సంధి వివాదం నేపథ్యంలో ఇప్పుడు భారతదేశం రష్యా నుంచి పెట్రోలు కొనుగోలు చేసుకోవచ్చని అనుమతినిస్తోంది. భారతదేశం మీద అసలు అమెరికా పెత్తనం ఏంటి? మనది సర్వసత్తాక సార్వభౌమాధికార దేశం. ఎవరికీ తలొగ్గకూడదు. లేదంటే లెనిన్ చెప్పినట్లు 'ఇంపీరియలిజం ది ఎర్లీ స్టేజ్ ఆఫ్ క్యాపిటలిజం' అవుతుంది. మన దేశం అమెరికా పెత్తనం లేకుండా చూసుకోవలసిన చైతన్యం అవగాహన మనందరికీ కావాలి.


**ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి** కేంద్ర ప్రభుత్వం విద్యను ఉమ్మడి జాబితా నుంచి తన చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రయోజనాలను గాలికి వదిలేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ మీద నాలుగు రోజులపాటు విస్తృతంగా సభ్యులు చర్చ జరపాల్సి ఉంది. అధికార ప్రతిపక్ష సభ్యులు అందరూ బడ్జెట్ అంశాన్ని వదిలేసి తిరుపతి లడ్డూ, హెరిటేజ్ పాలు గురించి వ్యంగ్యాస్త్రాలతో సమయాన్ని అంతటిని వృధా చేశారు. ఒక దశలో బాహాబాహీకి కూడా దిగారు. అలాంటిది ముగింపు సమావేశాల చివర్లో అధికారపక్షం ఇచ్చిన లక్ష రూపాయల గిఫ్ట్ వోచర్ ప్రతిపక్షం మండలి సభ్యులు ఎంచక్కా తీసుకున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శాసన మండలి సభ్యులకు విలువైన ఇళ్ల స్థలాలు ఇస్తే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తృణప్రాయంగా వదిలిపెట్టారు. అదే కోవలో ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయల గిఫ్ట్ ఓచర్‌ను తిరిగి ఇచ్చివేయడం జరిగింది.



**పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు** క్రమశిక్షణతో, సమయపాలనతో,నిబద్ధతతో కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి ఆ రోజుల్లో చేసిన త్యాగమే ఈరోజు ఈ యుటిఎఫ్ చైతన్యం. కామ్రేడ్ సూర్యనారాయణ రాజు ఈ జిల్లాలో యుటిఎఫ్ కి గుండెకాయలాగ పని చేశారు. కామ్రేడ్ అప్పారి సంఘం కోసం తన 15 ఏళ్ల ఉపాధ్యాయ సర్వీసుని వదులుకున్నారు. వారి త్యాగాల ఫలితమే ఈరోజు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న చాలా రాయితీలు, ఇప్పుడున్నవి తోలుమంద ప్రభుత్వాలు. ఉపాధ్యాయులు తమ పోరాటాలను, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తే గాని ఈ ప్రభుత్వాలలో చలనం రాదు. ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రయోజనాలు గండి కొట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రెండే. ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులు కాలరాయడానికి గత ప్రభుత్వం ఒక దారివేసి వెళ్ళిపోయింది. ఈ ప్రభుత్వ కూడా అదే దారిలో నడుస్తోంది. వీరు కూడా భవిష్యత్తులో అలాంటి ఫలితాలే చవి చూస్తారు. పోరాటాల ద్వారానే దేన్నైనా సాధించుకో గలం.



# మన అమరజీవి అప్పారి వెంకటస్వామి



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాత అప్పారి వెంకటస్వామి 1974 ఆగస్టు 10వ తేదీ యుటిఎఫ్ ఆవిర్భవించిన నాటి నుండి 2020 జనవరి 18,19 తేదీలలో కాకినాడలో జరిగిన రజతోత్సవాల వరకు 25 సం॥ల కాలం అవిచ్ఛిన్నంగా ఏపీ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. ఆయన గురించి వ్రాయడం అంటే అది ఆంధ్రప్రదేశ్ యొక్క ఉద్యమ చరిత్ర అవుతుంది. వారు యూటీఎఫ్ నిర్మాత మాత్రమే కాదు. ఒక శిల్పి కూడా. యుటిఎఫ్ ఆవిర్భావంలో తరువాత ప్రతి సంఘటనలో వారిది ప్రత్యేకమైన నిర్మాణాత్మక మైనటువంటి, కీలకమైన పాత్ర.

1972లో జరిగిన ఫెడరేషన్ రజతోత్సవాల సభల్లో ప్రధాన నాయకత్వ స్థానాల నుండి చెన్నుపాటి వారసులకు ఉద్వాసన పలకడం జరిగింది. అదే సమయంలో జై ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైంది. 1972 డిసెంబర్ 30, 31 తేదీల్లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జై ఆంధ్ర ఉద్యమానికి అనుకూలంగా తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో చెన్నుపాటి భావజాల వారసులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఆ తర్వాత పరిణామాలే యుటిఎఫ్ ఆవిర్భావానికి కారణమైంది.



కె.శ్రీనివాసరావు
రాష్ట్ర కార్యదర్శి

ఫెడరేషన్ అనుసరిస్తున్న నిరంకుశ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వారందరికీ అప్పారి వెంకట స్వామి గారు నాయకత్వం వహించారు. చెన్నపాటి భావాలకు బద్ధులైన వారితో పదివేల సభ్యత్వం చేర్పించారు. ఆ సభ్యత్వంతో కలిసి పనిచేయడానికి చేసిన రాజీ ప్రయత్నం మరియు ప్రతిపాదన ఫెడరేషన్ నాయకత్వం అంగీకరించలేదు. అందువల్ల 1974 ఆగస్టు 10వ తేదీన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించడం, ఆ సంఘాన్ని 1974లో కాకినాడలో రిజిస్టర్ చేయించడం జరిగింది.

సంఘ ప్రారంభ కాలంలో అమలాపురం ఎంప్లాయిస్ హోమ్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకొని పనిచేసారు. 1975 జనవరిలో మైనేని వెంకటరత్నం గారు ప్రధాన సంపాదకులుగా ఐక్య ఉపాధ్యాయ మాసపత్రికను ప్రారంభించడం జరిగింది. సంఘ నిర్మాణం మరియు పత్రిక కార్యాలయం ఒకేచోట ఉండి పనిచేయడానికి అనుకూలంగా 1975 డిసెంబర్ 8వ తేదీన విజయవాడలో రాష్ట్ర కార్యాలయం ప్రారంభించడం సంఘం నిర్ణయానికి అనుగుణంగా విజయవాడకు కుటుంబంతో సహా మకాం మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉద్యమ పని భారం పెరగడం వల్ల ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయలేకపోతున్నానని భావించి సంఘం లోనే పూర్తి కాలం పనిచేయాలని నిర్ణయం తీసుకోవడంతో బాటు 14 సం॥ల సర్వీసు మిగిలి ఉండగానే దానిని సంఘం కొరకు త్యాగం చేస్తూ 1978లో అప్పారి వెంకటస్వామి గారు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడం జరిగింది.


పటిష్టమైన నిర్మాణమే పదునైన ఉద్యమానికి కారణం అవుతుందని భావించి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో యుటిఎఫ్ నిర్మాణాలను నిర్మాణాత్మకంగా, ఖచ్చితత్వం తో ఏర్పాటు చేశారు. సమస్యల పోరాటాల సంస్థగా యుటియఫ్ నిలబడాలంటే నిరంతర శిక్షణ, నిత్య పోరాటం అవసరమని ఆ రెండు విషయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిబద్ధత కలిగిన కార్యకర్తలే ఉద్యమ శక్తిగా భావించి అట్టి కార్యకర్తలను తయారు చేయడానికి నిరంతరం శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తూ వాటిని ప్రణాళిక బద్ధంగా నిర్వహించే వారు. కార్యకర్తలను నిరంతరం ఉత్తేజపరుస్తూ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయ గలిగిన, రాటు తేలిన కార్యకర్తలను తయారు చేశారు.

కార్యకర్తలను, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఆప్యాయంగా, గౌరవంగా పలకరించేవారు. వారితో చాలా గౌరవంగా, అభిమానంగా ఉండేవారు. మృదువుగా మాట్లాడేవారు. వీరి జీవన విధానం ఎందరికో ఆదర్శంగా ఉండేది. సంఘం సొమ్మును పొదుపుగా ఆలోచించి ఖర్చు చేసేవారు. జమా ఖర్చులు ఆడిట్ చేయించేవారు.

యుటిఎఫ్ 25సం॥లు పూర్తి అయిన సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో సంఘ రజతోత్సవాలు "పచ్చటి ఆకులో వెచ్చటి భోజనం" మంచి ఆతిథ్యం పాల్గొన్నవారు జీవితకాలం గుర్తుంచుకునేలాగా అందించారు. 2000 సం॥లో జరిగిన రజతోత్సవ మహాసభలలో స్వచ్ఛందంగా ప్రధాన కార్యదర్శి బాధ్యతను తరువాతి తరానికి అప్పగించారు.


ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదక బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత అనారోగ్య కారణంగా 2001 మార్చి 21వ తేదీన తుదిశ్వాస విడిచారు.

# హక్కుల సాధనకు ప్రేరణ




ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న జరుపుకునే అంబేద్కర్ జయంతి భారత దేశ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైన రోజు. ఆ రోజు బాబాసాహెబ్ డా॥బి.ఆర్. అంబేద్కర్ గారి జన్మదినాన్ని స్మరించుకుంటూ, ఆయన చేసిన అపారమైన సేవలను గుర్తు చేసుకునే సందర్భం. అంబేద్కర్ గారు కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు; సమానత్వం కోసం, మహిళల స్వేచ్ఛ కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల గౌరవప్రదమైన జీవితం కోసం పోరాడిన మహానుభావుడు.

అంబేద్కర్ జీవిత ప్రయాణం ఒక సాధారణ వ్యక్తి నుండి అసాధారణ నాయకుడిగా ఎదిగిన కథ. చిన్ననాటి నుంచే కుల వివక్షను, అవమానాలను ఎదుర్కొన్న ఆయన, ఆ బాధలనే తన బలంగా మార్చుకున్నారు. విద్యే విముక్తికి మార్గమని నమ్మి, అత్యున్నత విద్యను సంపాదించారు. విద్య మన స్థాయిని ఎంత పెంచగలదో నిరూపించిన జీవితం ఆయనది. ఆయన ఇచ్చిన “విద్య పొందండి, సంఘటితం అవ్వండి, పోరాడండి” అనే నినాదం నేటికీ ప్రతి పీడిత వర్గానికి దిశానిర్దేశం చేస్తుంది.



కె. కమల్ కుమార్
యుటియఫ్ ఏలూరు
జిల్లా కార్యదర్శి

భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమైనది. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం వంటి మూల్యాలను హామీగా ఇచ్చారు. ముఖ్యంగా అణగారిన వర్గాల రక్షణ కోసం ప్రత్యేక నిబంధనలు, రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం ఆయన దూరదృష్టిని చూపిస్తుంది. అయినప్పటికీ, హక్కులు కేవలం చట్టాల్లో ఉండడం సరిపోదు, అవి ప్రతి ఒక్కరి జీవితంలో అమలవ్వాలి.

అంబేద్కర్ జయంతి మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది -- హక్కులు ఎవరూ దానం చేయరు వాటిని సాధించుకోవాలి. సమాజంలో ఇంకా కొనసాగుతున్న కులవివక్ష, ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష వంటి సమస్యలు మనకు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి అంబేద్కర్ ఆలోచనలు మరింత అవసరం.

ప్రస్తుత భారతదేశ పరిస్థితులను పరిశీలిస్తే, రాజ్యాంగం ఇచ్చిన హక్కులు సైతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ప్రజాస్వామ్యంలో భావప్రకటన స్వేచ్ఛ, నిరసన హక్కు, సమానత్వం వంటి విలువలు ఎంతో కీలకం. కానీ నేటి భారత దేశంలో ఈ హక్కులు పరిమితం చేయబడుతున్నాయి అనేది అక్షర సత్యం.

ప్రజలు తమ సమస్యలను వ్యక్తపరచడానికి చేసే నిరసనలు, ఉద్యమాలు కొన్నిసార్లు అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. ఇది ప్రజాస్వామ్య భావనకే విరుద్ధమైనది. అదే సమయంలో, చట్టాల అమలు విధానం అందరికీ సమానంగా లేకపోవడం, బలహీన వర్గాలపై ఒత్తిడి పెరగడం వంటి అంశాలు కూడా చర్చనీయ అంశం.


అంబేద్కర్ గారు ఎప్పుడూ హెచ్చరించినట్లుగా, రాజకీయ ప్రజాస్వామ్యం మాత్రమే సరిపోదు. సామాజిక మరియు ఆర్థిక ప్రజాస్వామ్యం కూడా అవసరం. ఈ మూడు పరిమాణాలు సమ తుల్యంగా ఉన్నప్పుడే నిజమైన స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమవుతుంది.

ఈ నేపథ్యంలో, రాజ్యాంగాన్ని కాపాడటం అంటే కేవలం పుస్తకాన్ని గౌరవించడం కాదు, అందులోని విలువలను ఆచరణలో పెట్టడం. అంబేద్కర్ జయంతి రోజు అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలు వేస్తూ, కొన్ని వర్గాల ఓట్లు సంపాదించడం కోసం పెద్ద పెద్ద విగ్రహాలు నిర్మించడం మాత్రమే నేటి పాలకులు అంబేద్కర్‌ని గౌరవించడంగా భావించడం శోచనీయం. రాజ్యాంగాన్ని గౌరవించని, ప్రజాస్వామ్య విలువలు పట్టని, చట్టసభల్లో జుట్టు పీక్కుని కొట్టుకునే సంస్కృతిని తీసుకు వచ్చిన పాలకులు నేడు రాజ్యమేలుతున్న తరుణంలో భారతదేశ ప్రజలకు, ముఖ్యంగా ఈ దేశ యువతకు అంబేద్కర్ ఆలోచనలు మరింత అవసరం. వారు విద్యతో, అవగాహనతో, సామాజిక బాధ్యతతో ముందుకు వస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడం, హక్కుల కోసం నిలబడటం, సమానత్వాన్ని సాధించడం ప్రతి యువతీ యువకుని బాధ్యత.

“అంబేద్కర్ జయంతి -- హక్కుల సాధనకు ప్రేరణ” అనే భావం మన జీవితంలో ఆచరణలోకి రావాలి. డా॥ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గం మనకు నిత్యం స్ఫూర్తినివ్వాలి. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలతో కూడిన సమాజ నిర్మాణం కోసం మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలి. మన హక్కులను తెలుసుకొని, వాటి కోసం ధైర్యంగా నిలబడటం ద్వారా మాత్రమే నిజమైన ప్రజా స్వామ్యాన్ని సాధించగలం.

**మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం అందివ్వలేని నాకు ఈ పదవి అక్కర్లేదు అని కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన అంబేద్కర్ లాంటి నాయకుడు నేడు దేశంలో ఒక్కడైనా ఉన్నాడా?**

# చిలక ప్రాణం.... కనిపెట్టాలి



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

సప్త సముద్రాల అవల మర్రిచెట్టు తొర్రలో ఉంచిన చిలకలో "మాయావి" ప్రాణం ఉందని కథలలో, సినిమాలలో చెపుతుండేవారు. ఇప్పుడు యుద్ధానికి, మతోన్మాదానికి, కులోన్మాదానికి, ప్రవేటీకరణకు వాటి ప్రాణం ఎక్కడ ఉంది. కథలో చెప్పినట్లు సప్తసముద్రాల ఆవల ఉందా లేక రాజకీయ అధికారకాంక్షలో ఉందా లేక వారి ప్రచార మీడియాలలో ఉందా కనిపెట్టాలి...

### యుద్ధఉన్మాదం...

రెండో ప్రపంచ యుద్ధంలో ప్రపంచం రెండు శిబిరాలుగా విడిపోయి భూతల, నావికా దాడి చేసుకుంటున్నారు. అమెరికా తన ఆయుధాలను రెండు శిబిరాలకు విక్రయించి లాభపడింది. ప్రపంచ సామ్రాజ్య దేశంగా అవతరించింది. తదనంతర కాలంలో సోవియట్ యూనియన్ బలమైన శక్తిగా కూడా ఉండటం వల్ల అమెరికా అగడాలని అడ్డుకట్ట వేస్తూ వచ్చింది. తర్వాత సోషలిస్టు శిబిరం బలహీనపడటం, సామ్రాజ్యవాదానికి ఎదురు లేకపోవడంతో మరింత విచ్చలవిడితనాన్ని ప్రదర్శించింది. రెండవ దేశాల మధ్య గొడవ పెట్టడం ఆ దేశాలు యుద్ధాన్ని చేసుకోవడానికి కావలసిన ఆయుధాల్ని తనే అమ్మటం చేసారు.

2008 తర్వాత సామ్రాజ్యవాద దేశాల్లో ఆర్థిక సంక్షోభం, తను ఉత్పత్తి చేసిన ఉత్పత్తి అమ్ముడుపోకపోవటం, తన దేశంలో నిరుద్యోగం పెరగటం, తన డాలర్‌కి విలువ కోల్పోవడం, యూరప్, బ్రిక్ లాంటి సంఘటనలు ఏర్పడటం వీటన్నిటితో సామ్రాజ్యవాదపు ఆర్థిక వ్యవస్థ బలహీనపడటం ప్రారంభి ంచింది.

ఈ బలహీనత నుంచి తప్పించుకోవటానికి తన ఆయుధ కర్మాగారంలో ఉన్న ఆయుధాలు అన్నిటిని బయటకు తీసి మరింత యుద్ధాన్నిఎగదోచే పని ఈరోజు అమెరికా సామ్రాజ్యవాదం చేస్తుంది. దీని ఫలితం ఎక్కడో ఇరాన్ లో బాంబు పడితే ఇక్కడ మన వంటింట్లో గ్యాస్ పోయి ఆగిపోతుంది. ఈ యుద్ధంపై మన పాలకుల మౌనం మన దేశానికి నష్టం. యుద్ధోన్మాదపు ప్రాణం ఉన్న చిలుక సప్త సముద్రాల అవల ఉంది.

### ప్రైవేటీకరణ....

1991కి ముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 15 లక్షల మంది ప్రభుత్వం ఉద్యోగులు ఉండేవారు. 2014లో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 11 లక్షల మంది ప్రభుత్వం ఉద్యోగులు ఉన్నారు. వీరందరూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అమలు చేయడానికి కృషి చేసేవారు.

ఉద్యోగుల సంఖ్య పెరిగిపోయిందని, వీరి సంఖ్య తగ్గించాలని, ప్రభుత్వ సేవలు ఉచితంగా ఉండకూడదని అమౌంట్ తీసుకొని మాత్రమే సేవలు ఇవ్వాలని, ప్రతిదీ సరుకుగా ఉండాలని చెప్పిన ప్రపంచ బ్యాంకు సూత్రాలను ప్రభుత్వాలు అమలు చేయడం వల్ల ఈరోజు ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వారి సంఖ్య పెరిగిపోయింది. విద్యారంగంలో ప్రవేటీకరణ సంస్కరణలు, సాల్ట్ పథకము, సమగ్ర శిక్ష పథకాలు ప్రపంచ బ్యాంకు సహకారంతో నడిచేవే. కనుక ప్రైవేటీకరణ ప్రాణం ప్రపంచ బ్యాంకు చిలకలో ఉంది.

### మతోన్మాదం

మానవ సమాజ ప్రారంభంలో ఉరుములు, మెరుపులు గాలి హోరు, అగ్నికీలలు ఎందుకు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో ఉండేవారు. ప్రకృతి తనపై ప్రకోపించిందని, కనుక ప్రకృతిని ప్రసన్నం చేసుకోవడానికి పాటలు తన భుజించే ఆహారంలో కొద్దిభాగం సమర్పించేవారు. ప్రకృతి శక్తులను రకరకాల రూపాలలో ఊహించు కున్నారు. ఆ రూపాలకు ఆధ్యాత్మికత జోడించారు. కనుక మతం వ్యక్తిగతమైన అంశం. మతం ఇంటికి పరిమితం కావాల్సిన అంశం.

కానీ రాజకీయ అధికారం కోసం, సంపదలో మిగులు కోసం ఉన్మాదాన్ని రగిలిస్తున్నారు. వ్యక్తిగత భావన అయిన మతంను రాజకీయ అధికారం కోసం రోడ్డు మీదకు తీసుకువచ్చే శక్తుల వద్ద మతోన్మాద చిలక ప్రాణం ఉంది.

### కులోన్మాదం...

మానవ సమాజ ప్రారంభంలో ఆహార సేకరణ మాత్రమే ఉండేది. 12వేల సంవత్సరాలకు పూర్వం నుండి మాత్రమే ఆహార ఉత్పత్తి క్రమం ప్రారంభమైంది. గుంపులో పని విభజన చేసుకున్నారు.

ఈ పని విభజన వృత్తులకు దారి తీస్తుంది. ఏదైనా వృత్తిలో ఇబ్బంది వస్తే, ఆ వృత్తి మారే అవకాశం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో ఉంది. కానీ భారతదేశంలో వృత్తులు మారకుండా చేసిన శాసనం ఫలితంగా వృత్తులు ఘనీభవించి కులాలుగా రూపాంతరం చెందాయి. ఈ కులాల చుట్టూ ఆంక్షలు ఏర్పరిచారు. తక్కువ ఎక్కువ కులాలు అనే భావాన్ని, వివక్షను సృష్టించి పోషిస్తున్నారు. కులాల వారి రాజకీయ సమీకరణలు, కులాలకు రాజ్యాధికారం దీని చుట్టూ గ్రూపులుగా విభజన జరుగుతుంది.

అన్ని కులాల్లో ఉన్న పేదలు కూడా కులాల వారీగా విభజింప చేశారు. ఇది దోపిడి వర్గాలకు లాభం. భూ పంపిణీ చేయడం ద్వారా అందరికీ సెంటు, లేదా కుంట భూమి వస్తుంది. స్వయం సమృద్ధి సాధించుకుంటారు. ఒకరి మీద ఆధారపడకుండా ఆత్మ గౌరవంతో బ్రతకడానికి అవకాశం ఉంటుంది. కనుక కుల వివక్షత ఏ మేరకైనా రూపుమాపటానికి అవకాశం ఉంటుంది. కులం పునాది భూమిలో ఉంది. భూమిని బద్దలు కొడితేనే కులం వివక్షత పోతుంది కనుక కులం అనే చిలక ప్రాణం భూమిలో ఉంది.

### ప్రజల ఐక్యతతో...

ప్రైవేటీకరణ, కులోన్మాదం, మతోన్మాదం, యుద్ధోన్మాదం ఇవే కాదు ఏ సమస్యకైనా మూలం అన్వేషణ చేయాలి. సమస్య మూలం లోకి వెళ్లకుండా పాలకవర్గాలు రకరకాల భ్రమలను కలిగిస్తూ ఉంటాయి. సమస్య పరిష్కారం చేయాలంటే ఐక్యత, ప్రజల సమీకరణ, పోరాటం ఈ రూపంలోనే చేయాల్సి ఉంటుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉండే ఎలాంటి ఉన్మాదాలనైనా ప్రజల ఐక్యతతోటి మాయవి చిలక ఊపిరి తీయగలం.

# నేనెరిగిన అప్పారి వెంకటస్వామి



అప్పారి వెంకటస్వామి గారు నాకు 1986 సం॥ల నుండి పరిచయం. వారు యుటియఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో ఉన్నప్పటి నుండి ఎరుగుదును. ఏవిఎస్ ముక్కుసూటి మనిషి. సంఘ పనిలో మోహమాటంగా మాట్లాడేవారు కాదు. ఖచ్చితంగా, నిక్కచ్చిగా మాట్లాడేవారు. 1974 ఆగష్టు 10న యుటియఫ్ స్థాపించి, తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో సంఘం రిజిస్ట్రేషన్ చేయించి అమలాపురం టీచర్ హోమ్ నుండి కార్యకలాపాలు ప్రారంభించి తరువాత ఉద్యమ అవసరాల నిమిత్తం విజయవాడలో 20 సెంట్ల స్థలం కొని ప్రస్తుతం ఉన్న భవనం నిర్మించి మనకు అందించారు. ఉద్యమ అవసరాల దృష్ట్యా దాదాపు 15 సం॥ల సర్వీస్‌ను తృణప్రాయంగా వదులుకుని ఉపాధ్యాయ ఉద్యమం లోకి వచ్చారు.



టి.ఎస్.ఆర్. మూర్తి
సీనియర్ నాయకులు

ఏవిఎస్ గారు వివిధ జిల్లాల పర్యటనలు చేసే సందర్భంగా యుటియఫ్ కార్యకర్తల ఇండ్లలో బసచేసేవారు. కార్యకర్తల కుటుంబాలతో కూడా మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకుని వారికి సలహాలు, సూచనలు ఇచ్చేవారు. సాధారణంగా వారి పర్యటన చాలా సాదాసీదాగా జరిగేది. తెల్ల లాల్చీ, పైజామాతో ఒక చేతి సంచినీ భుజాన వేసుకుని జిల్లాలు పర్యటించేవారు. ఈ రోజు యుటియఫ్ ఇంతబలంగా ఉన్నదంటే దానికి ఏవిఎస్ గారు వేసిన పునాదే కారణం.

ఈ సందర్భంగా రీగ్రూపింగ్ స్కేల్స్ గురించి ఒక అంశం... తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉండే రోజుల్లో తెల్లవారు జామున 4 గంటలకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసానికెళ్ళి ఎన్.టి.ఆర్. గారిని కలిసినప్పుడు... ఏవిఎస్ గారిని, రామిరెడ్డి గారిని చూసిన ఎన్.టి.ఆర్. గారు గురువుగార్లకు వందనం ఏ పనిమీద వచ్చారని ప్రశ్నించారు. రీగ్రూపింగ్ స్కేల్స్ విషయమై ప్రస్తావించి.. సమాజాన్ని తయారు చేయు గురువులకు జీతం తక్కువ ఉండ రాదని, ఎన్‌జిఓలకంటే ఒక స్టేజి ఎక్కువగా ఉండాలని వివరించగానే ఎన్‌టి రామారావు గారు దానికి అంగీకరించి రీ-గ్రూపింగ్ స్కేళ్లు మంజూరు చేసారు. మనకు రీగ్రూపింగ్ స్కేల్స్‌లో మనకు బేసిక్ పే 280 నుంచి 530 ఒకేసారి పెంచడంలో కృషిచేసిన ఘనత ఏవిఎస్ గారికి దక్కనుంది. ఉపాధ్యాయులకు మేలు చేయుటకు తోడ్పడిన ఏవిఎస్‌గారు సదా చిరస్మరణీయులు.

ఏవిఎస్ గారు నిర్మించిన రాష్ట్ర కార్యాలయం ముందర భాగంలో మునగ, అరటి, పునాస మామిడి చెట్లను పెంచేవారు. వీటికి కాచిన కాయలు అన్ని అమ్మేవారు. ఆ అమ్మిన సొమ్మును రాష్ట్ర సంఘం ఖాతాకు జమ చేసేవారు.

వ్యక్తిగతంగా వారు ఏ విధమైన పండ్లు, కూరగాయలు, మునక్కాయలు తీసుకుంటే వెంటనే డబ్బు చెల్లించేవారు. సంఘం పని మీద కాకుండా ఫోన్ ఉపయోగిస్తే కూడా ఏవిఎస్ గారి దగ్గర ఉండే డబ్బాలో డబ్బులు వేసేవారు. సంఘం సొమ్ము సంఘానికే ఖర్చు పెట్టాలనేది వారి అభిమతం.

ఒక సందర్భంలో వారితో ఉన్న చొరవతో నేను హైదరాబాద్ ఆఫీస్ నిర్మాణం, దానిని ప్రధాన కార్యాలయంగా చేయటాన్ని ప్రశ్నించగా వారు చెప్పిన సమాధానం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. మూర్తిగారు! మన సంఘాన్ని హైదరాబాద్‌లో బలోపేతం చేయడానికి మాత్రమే.. హైదరాబాద్‌కి వచ్చాం అంటూ వారు చెప్పిన సమాధానం నాకు పూర్తి సంతృప్తినిచ్చింది.

ఏవిఎస్ గారు రాజమండ్రిలో ఆనం కళ్యాణ మండపంలో సమావేశానికి వచ్చిన సందర్భంగా వారు చెప్పిన విషయం నాకు జీవితాంతం గుర్తుండిపోయింది. వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో మన ఉద్యోగులకు పింఛన్ సదుపాయాలను ప్రభుత్వాలు తీసివేయ వచ్చు.. కనుక మీరు రిటైరైనప్పుడు ఇబ్బంది పడకుండా ఉండాలంటే మన ఉపాధ్యాయులు అందరు స్వంతంగా ఇల్లు నిర్మించుకోండి, మీ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించండి అని సూచన చేసిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడు ఏవిఎస్.

అటువంటి నాయకులు వేసిన పునాదిపైన మన యుటియఫ్ సంఘం నేటికీ అప్రతిహితంగా ముందుకు పోతోంది. ఇటువంటి సంఘాన్ని మనకు అందజేసిన నాయకుడుకి జోహార్లు అర్పిస్తున్నాము.


**ఐక్యఉపాధ్యాయ**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

**ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |



# ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోలేమా?

రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య తగ్గుతూ బలహీనపడుతున్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోలేమా? తిరిగి పూర్వ వైభవం తీసుకురాలేమా? అనేది ప్రభుత్వ విద్యారంగ అభిమానులు, ఉపాధ్యాయుల ముందున్న నేటి తక్షణ ప్రశ్న. దీనికి సమాధానంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం సాధ్యమే నని చెప్పితీరాలి. అయితే అది ఎలా సాధ్యం? అనేది మరో ప్రశ్న. దీనికి జవాబుగా-విద్యారంగంలో పడిపోతున్న ప్రమాణాలను అభివృద్ధి చేసుకోవడం, అలాగే పక్కదోవపట్టిన స్కూలు కమ్యూనిటీ రిలేషన్షిప్ ను మెరుగుపరచుకోవడం అనేదే మనముందున్న కార్యాచరణ. ఈ కార్యాచరణ విజయవంతంగా నడవాలంటే నాలుగు చేతులు కలవాలి. అంతకు అంత సమాజ భాగస్వామ్యం పెరగాలి. ఈ బడి వలన మన పిల్లలకు, మన ఊరికి, తద్వారా సమాజానికి ఉపయోగం ఉంటుందని ఊరిప్రజలలో శాస్త్రీయమైన ఆలోచనను రేకెత్తించాలి. అప్పుడే బడి బతుకుతుంది. నిరంతరం జీవనసమరంలో కొట్టుమిట్టాడుతున్న ఊరి ప్రజలను వీలైనంతమేరకు బడికి ఆహ్వానిస్తూ - బడి బాగోగులు గురించి వారి ముందు నిజాయితీగా చర్చ పెట్టి, వారందరినీ అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలి. బడి బలపడడానికి అన్ని వైపుల నుండి ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు నాలుగు స్తంభాలు వలే నిలబడితే తప్ప బడి నిలబడదు. ఆ దిశగానే ప్రజలు ఎన్నుకున్నాయి అని చెప్పుకునే ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు అందరినీ కలుపుకొని బడి బాగు కోసం ప్రజామేధావులు చొరవ తీసుకొని ప్రభుత్వ విద్యారంగ రక్షణకు ఒక ఉద్యమాన్ని నిర్మించాలి. పై వాటిలో ఏ ఒక్కటి దృఢంగా లేకపోయినా లక్ష్యసాధనలో వెనుకంజ ఏర్పడుతుంది.



**డి. రాము**
**రాష్ట్ర అధ్యయన కమిటీ సభ్యులు**

ప్రభుత్వానికి దానివైన వర్గ ప్రయోజనాలు వున్నాయనేది తెలిసిందే. అందుకే చైతన్యవంతమైన ప్రజానీకం ఐక్యతతో బడి రక్షణ కోసం బడి చుట్టూ పెద్ద ప్రజాచైతన్యాన్ని పోగేసుకోవాలి. మన గ్రామీణ బడుల్లో చదువుతున్న పిల్లలందరికీ చదువు అత్యవసరమే. కులమత వర్గ భాషా భేదాల అసమానతల్లేని సమాజాభివృద్ధికి మన బడి తప్పనిసరి అవసరం. మన బడి బతకాలి

**ప్రభుత్వం** తనవంతు బాధ్యతను త్రికరణశుద్ధిగా చేయాలి. చేయకపోతే మనమే చేయించాలి - బడిబాగు మన హక్కు. పాఠశాలల్లో బోధనాసమయాన్ని హరించి వేసే యాప్‌లు, బోధనేతర కార్యక్రమాలు తగ్గించాలి. విద్యాశిక్షణలన్నీ వేసవి సెలవుల్లో ఇవ్వాలి. ఇంకోటి- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమిళనాడు తరహాలో విద్యాఉపాధి అవకాశాలలో ఐదు శాతం వెయిటేజ్ మార్కులు ఇవ్వాలి. విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్, సాయంత్రం పూట పాలు, స్నాక్స్ ఇవ్వాలి. తల్లిదండ్రులు వారి వారి పనుల నుండి వచ్చిన వరకు 4 నుండి 6 గంటల వరకు ట్యూటర్స్ ను నియమించి పిల్లలు బడిలోనే ఉండేటట్టుగా చూడాలి- అది అవసరం. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వర్క్‌బుక్కులు పెట్టి వారి ప్రమాణాల్ని పెంచేందుకు కృషిచేయాలి. విద్యార్థికి నచ్చిన మాధ్యమం చదువుకోడానికి అవకాశం ఇవ్వాలి. విద్యార్థి హక్కు కాలరాయగూడదు. సెమిస్టర్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే ఎక్కువ మేలు.

**ఉపాధ్యాయులు**గా మనమంతా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడం కోసం ఇప్పుడు చేస్తున్న కృషిని రెట్టింపు చేసి విద్యారంగ రక్షణ కోసం నడుం బిగించాలి. బోధనాభ్యాసన ప్రక్రియలో వైయుక్తిక బేధాలను గుర్తించి విద్యార్థులందరిలోనూ సామర్థ్యాలను రాబట్టాలి. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేయాలి. బట్టీపట్టే పద్ధతి నుండి సొంతంగా రాయగలిగేటట్టు విద్యార్థులను ప్రోత్సహించాలి. చర్చా పద్ధతిని ప్రోత్సహించాలి. శాస్త్రీయ విలువలు నేర్పించాలి.

**తల్లిదండ్రులు** కూడా తమ పిల్లలను సెల్ ఫోన్స్, ట్యాబ్స్, టీవీలకు దూరంగా ఉంచాలి. చదువుకోవడానికి ఇంటిదగ్గర ఉన్నంతలో మంచి వాతావరణం ఉండేటట్లు చూడాలి. బడి పట్ల బాధ్యతగా ఉండాలి. తల్లిదండ్రులు సమావేశాలకు తప్పనిసరిగా హాజరై సమావేశాల్లో చురుకుగా పాల్గొన్నాలి. ఉపాధ్యాయులతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాలి.

**విద్యార్థులు** కూడా పాఠశాలలో జ్ఞానసముపార్జన, క్రీడలు, కళలు ప్రాధాన్యతలుగా ఉండాలి. జట్టుపని అలవాటు చేసుకోవాలి. పాఠశాల సంరక్షణకు సంసిద్ధం కావాలి. గురుశిష్యుల సంబంధాలు ఆదర్శవంతంగా ఉండాలి. అప్పుడు మాత్రమే మనబడి సక్రమమైన పద్ధతిలో నడుస్తుంది. ప్రజా మద్దతు పొందుతుంది. వీటన్నింటిలో దండలో దారం వలే ఉపాధ్యాయుడే కీలక పాత్రధారి. విద్యారంగాన్ని రక్షించుకుంటామా?అలా విధ్వంసమవడాన్ని చూస్తూ వదిలేస్తామా?అనేది ఉపాధ్యాయుల కార్యనిమగ్నతపైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వాలు వారి వర్గ అవసరాల కోసం నిపుణులను, కావలసిన ఎగ్జిక్యూటివ్స్‌ని తయారు చేసుకుంటున్నారు.మన బడి-మన చదువులు వారి అధికారాలు నిలబెట్టుకోవడం కోసం నడపక తప్పక నడుపుతున్నారు. లేకపోతే ఈ పిల్లలందరికీ అనియత విద్యో, సార్వత్రిక పాఠశాలలో, అక్షరాస్యత కేంద్రాలలోనో చదువులు చెప్పేసే ఉండేవారు.

కార్పొరేట్ రాజకీయాలు ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేస్తున్న ఈ రోజులలో ప్రభుత్వ విద్యారంగానికి ఇది సంధి కాలం. జీవం ఉన్న చిన్న చేప పిల్ల కూడా ప్రవాహానికి ఎదురీదుతూ నాకు ప్రాణం ఉంది, దమ్ముంది అని ప్రవాహ గమనాన్నే ధిక్కరిస్తూ ముందుకెళ్తుంది.అలాంటిది సమాజానికి దిశానిర్దేశం చేసే ఉపాధ్యాయుల కళ్ల ముందే ప్రభుత్వవిద్యావ్యవస్థ నిర్వీర్యమవుతుంటే మేధోవర్గానికి చెందిన ఉపాధ్యాయులుగా ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకుంటామో,జారవిడుచుకుంటామో ఆలోచించాల్సిన సమయమిది.

ఉపాధ్యాయ వర్గంలో ఉన్న చిన్న చిన్న వైరుధ్యాలను పక్కన పెట్టి, అందరం కలిసికట్టుగా పని చేద్దాం. పని సంస్కృతిని పెంచుకుందాం. ఉపాధ్యాయలోకానికి ఇంకా చేవ, దమ్ము మిగిలే ఉంది అని నిరూపిద్దాం. మనందరి బతుకులను చక్కదిద్దిన ప్రభుత్వ బడిని రక్షించుకుందాం. మన ఊరు బడిని కాపాడుకునే మహోద్యమంలో భాగస్వాములమవుదాం. ప్రభుత్వ బడులు పిల్లలతో కళకళలాడేలా పూర్వవైభవాన్ని తెద్దాం. అందుకు మనమంతా కంకణబద్ధులమవుదాం.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయునికి 10.01.2010 నుండి 24 సం॥ల పూర్తి అయినది. 24 సం॥లకు పూర్తి అర్హతలు ఉన్నవి. వారికి 01.02.2010 నుండి 18 సం॥ల ఇంక్రిమెంట్ మరియు 24 సం॥ స్కేలు ఒకేసారి మంజూరు చేసియున్నారు. అది సరికాదని ఆడిట్ వారు అభ్యంతరం తెలిపారు. అభ్యంతరము సరియైనదేనా?**

**– పి.రామకృష్ణ, నెల్లూరు**

**జవాబు :** ఆడిట్ వారి అభ్యంతరం సరియైనదే. 2010 వేతన స్కేళ్ళలో నూతన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం 1.2.2010 నుండి అమలులోకి వచ్చింది. అప్పటికే సదరు ఉపాధ్యాయునికి 24 సం॥ల సర్వీసు పూర్తి అయి ఉన్నందున 18 సం॥ల ఇంక్రిమెంట్ వచ్చే అవకాశం లేదు.

**ప్రశ్న : గతంలో మన పత్రికలో సర్వీస్ వెరిఫికేషన్ ఏప్రిల్ మాసంలో నమోదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత ఉత్తర్వులను తెలుపగలరు.**

**– శ్రీనివాసరావు, ఒంగోలు**

**జవాబు :** ఆర్థిక శాఖ సర్క్యులర్ నం.8385/515/ఎఫ్.ఆర్.2/2011-1, తేదీ.20.01.2012 మరియు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్ వాల్యూమ్-1నందలి ఆర్టికల్ 325 ప్రకారం సర్వీస్ వెరిఫికేషన్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో నమోదు చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న : ఇద్దరు ఉపాధ్యాయులు ఎస్‌జిటి కేడర్ నుండి ఒకేసారి వేరు వేరు సబ్జెక్టులలో స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు. ఇరువురి సీనియార్టీ ఎలా నిర్ణయిస్తారు?.**

**– జి.వి.మూర్తి, చిత్తూరు**

**జవాబు :** పాఠశాల విద్య కమీషనర్ మరియు సంచాలకుల వారి ఉత్తర్వులు ఆర్.సి.నం.142/సి3-1/2011; తేదీ. 19.04.2011 ప్రకారం ఒకేసారి పదోన్నతి పొందిన సందర్భంలో క్రింది కేడర్‌లో ఎవరు సీనియార్ అయితే వారే సీనియర్‌గా కొనసాగుతారు.

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు ఆగష్టులో ఉద్యోగ విరమణ చేయుచున్నారు. ఆయనకు సెప్టెంబర్ 1వ తేదీన 18 సం॥ల ఇంక్రిమెంట్ రావలసి ఉన్నది. సదరు ఇంక్రిమెంట్‌ను నోషనల్‌గా పెన్షన్‌కు లెక్కించవచ్చా?**

**– కె.కృష్ణ, ఎ.ఎస్.ఆర్.జిల్లా**

**జవాబు :** ఉద్యోగ విరమణ మరుసటి రోజుగల వార్షిక ఇంక్రిమెంట్ మాత్రమే పెన్షన్‌కు నోషనల్ ఇంక్రిమెంట్‌గా లెక్కించబడుతుంది. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళకు వర్తించదు.

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు 28 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. రెండు సం॥లలో ఉద్యోగ విరమణ చేయవలసి వుంది. ఆయన ఇప్పుడు వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంటే 5 సం॥ల సర్వీసు వెయిటేజి ఇస్తారా?**

**– ఎస్.బాబు, శ్రీకాకుళం**

**జవాబు :** వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న సందర్భంలో ఇంకా మిగిలి ఉన్న సర్వీసులో గరిష్ఠంగా 5 సం॥లు వెయిటేజ్ ఇస్తారు. కాని, ఆయనకు 2 సంవత్సరములు సర్వీసు మాత్రమే మిగిలి ఉన్నందున ఆ రెండు సం॥లకు వెయిటేజ్ ఇస్తారు.

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయునికి 30 సం॥ల వయస్సుగల కుమార్తె ఉంది. ఆమె మానసిక వైకల్యంతో బాధ పడుతుంది. ఆమె అవివాహిత. ఈ ఉపాధ్యాయుని చైల్డ్‌కేర్ లీవు వాడుకోవచ్చా?**

**– జి.శ్రీరామ్, మెయిల్**

**జవాబు :** వాడుకోవచ్చు. వయస్సుతో నిమిత్తం లేకుండా అధారిత పిల్లలకు చైల్డ్‌కేర్ లీవు వాడుకోవచ్చు.

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు 7 రోజులు సమైక్యాంధ్ర సెలవులు పెట్టుకున్నారు. మధ్యలో రెండవ శనివారం, ఆదివారం సెలవులు వచ్చినాయి. వాటికి అనుమతి ఇస్తారా?**

**– బి.నాగరాజు, కడప**

**జవాబు :** ఇవ్వరు. సమైక్యాంధ్ర సెలవులు నగదుగా మార్చు కొనటం మినహా సంపాధిత సెలవు మాదిరిగానే వర్తిస్తాయి. అందుచేత మధ్యలో వచ్చిన సెలవులు కూడా సమైక్యాంధ్ర సెలవులుగానే పరిగణించ బడతాయి.

**ప్రశ్న : ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి శాఖాపరమైన పరీక్షలకు మినహాయింపు ఉంటుందా?**

**– శ్రీనివాసరావు, విజయవాడ**

**జవాబు :** స్కూల్ అసిస్టెంట్ నేరుగా చేరిన వారికి 45 సం॥లు, పదోన్నతిపై చేరిన వారికి 50 సం॥ల వయస్సు నిండితే పదోన్నతులలో శాఖాపరమైన పరీక్షల నుండి మినహాయింపు వర్తిస్తుంది.

# ప్రభుత్వ (ఊరి) బడిలో పిల్లలను చేర్పిద్దాం!














**తల్లిదండ్రులారా!**

ప్రభుత్వ బడి అంటే నాలుగు గోడలు, నల్లబల్ల, సుద్ధ ముక్క మాత్రమే కాదు ... పిల్లల భవిష్యత్తును బాధ్యతాయుతంగా తీర్చిదిద్దే అక్షరాలయం. మీరు, మేము అందరమూ చదివిన ప్రభుత్వ బడి. అదే మన ఊరి బడి.

"పెద్దలను గౌరవించవలెను. అబద్ధమాడరాదు, సత్యమునే పలుకవలెను, దొంగతనం చేయరాదు, జీవులయెడల దయ కలిగి ఉండాలి" అంటూ ఎన్నో నైతిక విలువలు నేర్పింది మన బడి...

మంచి, చెడుల జ్ఞానం, జయాపజయాలను ఒకేలాగా చూసే దృఢసంకల్పం అలవర్చింది ఈ బడే... కులం, మతం, ధనిక,పేద తేడా లేని సమానత్వపు ఆలోచనలకు పునాది పడింది ఈ బడిలోనే... ప్రకృతిని ప్రేమిస్తూ ఎదిగినకొద్ది ఒదిగి ఉండమనే మానవత్వాన్ని నేర్పింది ఈ బడే... అదే మన ఊరి బడి.

గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, అబ్దుల్ కలామ్ వంటి ప్రపంచం గర్వించదగ్గ మేధావులందరూ చదివింది ఈ బడులలోనే... అన్న విషయం మరువద్దు.

నాడు సదుపాయాలు ఉన్నా లేకున్నా అందరం ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాం. అన్నదమ్ములుగా మెలిగాం. గతంకంటే ప్రభుత్వ బడి నేడు బాగా అభివృద్ధి చెందింది.

- పాఠాలు అర్థమయ్యే రీతిలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన బోధన
- చిన్నతనంనుండే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా సాధన
- ఉచిత విద్యతోబాటు, యూనిఫారం, పుస్తకాలు, నోట్స్, బూట్లు, మధ్యాహ్న భోజనం.
- అందమైన తరగతి గదులు, ఆట స్థలం, పరిశుభ్రమైన వాతావరణంతో సర్వాంగ సుందరం.

మీ బిడ్డలను తమ బిడ్డలుగా భావిస్తూ, అమ్మప్రేమ, నాన్న భరోసా ఇవ్వగలిగే ఉపాధ్యాయుల సాన్నిధ్యంలో ఇక్కడ చదివిన పిల్లలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో బాటు సమాజం పట్ల బాధ్యతకలిగిన పౌరులుగా మార్చే సదవకాశం ప్రభుత్వ బడితోనే సాధ్యం.

మీ పిల్లలందరికీ తెలుగు, ఇంగ్లీషులో నాలుగు అక్షరాలు, మంచి నడవడిక నేర్పిస్తాం... జీవితంలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా తట్టుకోగలిగే మనోధైర్యాన్ని అందిస్తాం.

రండి! మాతో కలిసి రండి! చేయి చేయి కలపండి...
మన ఊరి బడిని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దుకుందాం...
పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం...

**బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం.**
**ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం.**

**ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్**

(చిన్న కథ)

# నిమ్మకాయలు



ఎం.జోగిరాజు
కృష్ణాజిల్లా

ప్రతాప్, వెంకట్, కమల్, గోపాల్ మంచి మిత్రులు. నలుగురు చిన్నప్పటి నుండి తాళ్ల పాలెం బడిలో చదువుకున్నారు. మచిలీపట్నం కాలేజ్ లో చదువుకుని టీచర్లు అయ్యారు. అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. సెలవుల్లో అందరూ కలుసుకునే వాళ్ళు. ప్రతాప్ వాళ్ళ నానమ్మ పట్నం రమ్మన్నా రాకుండా అదే ఊర్లో ఉంటూ కాలక్షేపం చేసేది. ప్రతాప్ సెలవులు ఇవ్వగానే ముందుగా స్వగ్రామం తాళ్ళపాలెం వచ్చేవాడు. రాగానే నానమ్మకి మందులు అవీ తెచ్చి కుశల ప్రశ్నలు వేసి ఆ తర్వాత పెరట్లో కాసిన కూర గాయలు, పళ్ళు అందరికీ ఇవ్వటానికి బయలుదేరేవాడు. నిమ్మచెట్టుకి ఈ ఏడు బాగా కాపు కాసింది. అడిగినోళ్ళకి అందరికీ ఇచ్చానురా మనవడా ఇంకా బోలెడు కాయలు ఉన్నాయి చెట్టు నిండా, కోసి తలా కొసిని ఇవ్వరా నీ జతగాళ్ళకి అంది నానమ్మ.

సరేనంటూ నిమ్మ కాయలు కోసి మూడేసి కాగితం కవర్లలో వేసుకుని తన ముగ్గురు మిత్రులకూ ఇచ్చొస్తాను అంటూ నానమ్మకి చెప్పి సైకిల్ ఎక్కాడు. ముందుగా వెంకట్ వాళ్ళింటికి వెళ్లి నిమ్మ కాయలు ఇచ్చారు. కూర్చోరా కాఫీ తాగి వెళ్ళరా అన్నా మళ్ళీ వస్తా కమల్, గోపాల్ వాళ్ళకి కూడా నిమ్మకాయలు ఇచ్చేసి అంటూ సైకిల్‌పై సవారీ బాగుంది అనుకుంటూ వెళ్ళిపోసాగాడు ప్రతాప్. కమల్ వాళ్ళింటికి కూడా వెళ్లి మళ్ళీ రిటర్న్ లో వస్తాను అని చెప్పి చివరికి గోపాల్ వాళ్ళింటి వేపు సైకిల్ తిప్పాడు. తిరుగు ప్రయాణంలో కమల్‌ని తనతో కలుపుకుని వెంకట్ వాళ్ళింటికి వచ్చేసాడు. అరే గోపాల్‌గాడు ఏడిరా అని అడిగాడు వెంకట్. వాడు వాళ్ళ అమ్మాయిని కాలేజీ నుండి తీసుకుని రావటానికి వెళ్లాడంట్రా ఈలోపు మనం కాఫీలు కానిచ్చేసి మన తెలుగు మాస్టారు ఇంటికి వెళ్ళొద్దాము రా అన్నాడు ప్రతాప్.

అన్నట్టు ఎలా ఉన్నారో మన మాస్టారు పదండి చూసొద్దాం అంటూ మాస్టారింటికి బయలుదేరారు. రామనాధం మాస్టారింటికి ముగ్గురూ వెళ్లి ఆశీర్వాదాలతో బయటికి వచ్చారు. ఒక్కోరోజు ఒక్కొక్కరి ఇంట్లో భోజనాలు అనుకుందాం ఎప్పటిలాగానే అన్నాడు వెంకట్. అలాగే అన్నట్టు తలూపారు. ఒకరోజు గడిచింది కులాసా కబుర్లు, సంతోషాలతో, రెండో రోజు, మూడో రోజు కూడా అనుకున్నట్టు గడిచాయి. నాలుగో రోజు ముగ్గురూ గోపాల్ వాళ్ళింటికి వెళ్ళాలి అనుకున్నారు. వాళ్ళింటికి పొద్దున్నే ముగ్గురూ బయలుదేరారు. వాళ్ళింట్లో నుండి పెద్ద పెద్ద శబ్దాలు రావటం గమనించారు. ఏంటో ఇవన్నీ అనుకుంటూ గోపాల్ వాళ్ళింటి లోపలికి మెల్లగా వెళ్లారు. ఈలోపు వాళ్ళ అబ్బాయి బయటకు వచ్చి నాన్నగారు ఒక మాంత్రికుడు చెప్పినట్టు ఏదో పూజలో కూర్చున్నారు.

ఒక అరగంటలో వచ్చేస్తారు అంకుల్ అంటూ మంచినీళ్లు ఇచ్చి ఇలా కూర్చోండి అని చెప్పి లోపలకి వెళ్ళాడు. కాసేపాగి వాళ్ళబ్బాయి మళ్ళీ కాఫీ కప్పులతో ప్రత్యక్షం అయ్యాడు. అసలు ఈ పూజలేంట్రా బంటీ అని అడిగారు ముగ్గురూ. ఏమో అంకుల్ అనేసి లోపలికి వెళ్ళిపోయాడు. అసలు ఈ గోపాల్ గాడు మనం వచ్చాం అనగానే పరుగులు పెట్టి వచ్చేసేవాడు. ఇన్నిరోజులు అయినా మనల్ని కలవటానికి కూడా రాలేదేంటబ్బా అనుకున్నారు మనసులో ముగ్గురూ. అరగంట దాటింది గోపాల్ మాంత్రికుడ్ని పంపించి మిత్రుల దగ్గరికి వచ్చాడు. అసలు ఏమైందిరా నీకు ఈ భూత వైద్యం ఏంటి, ఆ మాంత్రికుడు ఏంటి మాకు బుర్ర తిరిగి పోతోంది చెప్పు అసలు ఇవన్నీ ఏంటి అన్నారు ఆత్రుతగా. ఒరేయ్ నేను చెప్పేది మీ మనసులోనే ఉంచుకోండి ఎవ్వరితో అనొద్దు అస్సలు.

మా ఇంటికి ఎవరో చేతబడి చేద్దామనుకున్నార్రా. చేతబడి ఏంట్రా ఈరోజుల్లో అన్నారు ముగ్గురూ అసహనంగా నీ మొహం మండ ఈ విషయం ఆ మాంత్రికుడు నీకు చెప్పి నిన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టు అనిపిస్తోందిరా మాకు అన్నాడు ప్రతాప్. 'అవునురా నిన్ను పిచ్చి వాడిని చేసి పైసలు గుంజాడు నీ దగ్గర, ప్రతాప్ గాడు చెప్పింది అక్షరాలా వాస్తవం' అన్నారు వెంకట్, కమల్, తడుము కోకుండా ఆ దినం గోపాల్‌ని అసలు కన్విన్స్ చేయలేకపోయారు ముగ్గురూ ఎవరో చేతబడి చేశారు అని నీకు ఎలా తెలిసింది రా చెప్పసలు అని చివరికి నిలదీశారు. ఎవరికీ ఎప్పటికీ ఈ విషయం చెప్పనని ఒట్టు వెయ్యండ్రా అట్టా ఒట్టు పెడితేనే చెప్తాను అని మిష పెట్టాడు గోపాల్.

దగ్గరికి రండి ఇది పరమ రహస్యం అని మూడు రోజుల క్రితం ఎవడో చేతబడి చేసే వాడు నా బైక్ ముందు ట్యాంక్ కవర్ లో నిమ్మకాయలు పెట్టేసి వెళ్ళిపోయాడు. ఆ మాట వినగానే ప్రతాప్ సరేరా ఇక మేము వెళతాం అని లేచి వెంకట్‌ని, కమల్‌ని కూడా తనతో రండి పోదాం అని తొందర పెట్టాడు. గోపాల్ మాట్లాడు తున్నాసరే వాళ్లిదర్నీ బయటికి లాక్కొచ్చాడు. అసలు ఏమైందిరా నీకు వాడు పాపం ఏదో బాధలో ఉంటే నువ్వు లేచిందే కాకుండా బలవంతంగా మమ్మల్ని కూడా లాక్కొచ్చావు అన్నారు వాళ్లిద్దరూ. సందు చివరి దాకా వాళ్ళని పదండి పదండి అంటూ తరిమాడు.ఒరే ప్రతాప్ ఏంట్రా అసలు నువ్వు చేసేది నీకు అర్ధం అవుతోందా అని నిలదీశారు.ప్రతాప్ పగలబడి నవ్వటం మొదలు పెట్టాడు.ఒరేయ్ ఏంట్రా ఈ నవ్వు ఎవరైనా చూస్తే బాగోదు అలా చెరువు గట్టు వేపు పోదాం అని ముగ్గురూ ఆ దిశలో వెళ్లారు.

ఇప్పటికైనా చెప్తావా పిచ్చోడిలా ఆ నవ్వు దేనికిరా నీకు దణ్ణం పెడతా చెప్పురా అన్నారు మిత్రులిద్దరూ.ఒరేయ్ నేను చెప్పేది వింటే మీరు కూడా పగలబడి నవ్వుతార్రా నా కంటే అన్నాడు ప్రతాప్. నిన్ను చంపేస్తాము త్వరగా చెప్పకపోతే అనేసారు కుతూహలం ఆపుకోలేక.నవ్వి నవ్వీ కడుపు నొప్పి వచ్చి పొట్ట చేత్తో పట్టుకుని అసలు విషయం చెప్పాడు ప్రతాప్ మొదటి రోజు నిమ్మకాయలు ముగ్గురికి తీసుకొచ్చి మీ ఇద్దరికీ ఇచ్చి వాళ్ళింటికి వెళ్తే వాడు బయటికి వెళ్లాడని వాళ్ళమ్మ చెప్పేసరికి నిమ్మకాయలు వాడి బైక్ కవర్‌లో నేనే పెట్టాను రా అని.అరే పాపం రా అసలు విషయం చెప్పేద్దాం రా వాడితో అన్నాడు ప్రతాప్. ఒరే వాడు ఈ విషయం ఎవరితో చెప్పొద్దు అని మరీ ఒట్టు పెట్టించుకున్నాడురా వద్దు అని అనేసారు మిగిలిన ఇద్దరు. ఈసారి ముగ్గురూ నవ్వటం మొదలు పెట్టారు. ఎప్పటికి మర్చిపోలేని విషయం రా ఇది ఎవరైనా నవ్వకుండా ఉండలేరు అనుకుంటూ. సమాజం లో నమ్మకాలను పెంచుకోండి మూఢ నమ్మకాలను కాదు అని ఉద్బోధించిన స్వామి వివేకానంద మాటలు అనుసరించే ప్రతి ఒక్కరికీ ఈ సరదా కథ అంకితం.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు



**శ్రీకాకుళం**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా స్థాయి మహిళా చైతన్య సదస్సు శ్రీకాకుళం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

సభాధ్యక్షులు బి ధనలక్ష్మి కార్యక్రమంను ప్రారంభిస్తూ సమాజంలో మహిళల పట్ల వివక్ష కొనసాగుతున్నదని, మతం పట్ల, కులం పట్ల, సమాజ సమాజ మార్పులో మహిళా ఉపా ధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.

ముఖ్య వక్త ఐద్వా పూర్వ రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ప్రసంగిస్తూ స్వతంత్ర భావాలు కలిగి ఉండి ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి సమాజానికి అందించాలన్నారు. సమాజంలో అసమానతలను కులమతాలకతీతంగా ప్రశ్నించాలన్నారు. సమాజంలోని రుగ్మతలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

ఎన్.టి.ఎఫ్.ఐ. జాతీయ కార్యదర్శి యస్ అరుణకుమారి మాట్లాడుతూ మహిళలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వాలు పనిచేయాలని, రాజ్యాంగం ప్రసాదిం చిన హక్కులు నేరవేర్చాలని, మహిళలుకు హస్తి హక్కులో సమానవాట ఇవ్వాలని లోకసభలో బిల్లు ప్రవేశపెట్టాలని పట్టుపట్టారని, కానీ నాటి నాయకు లు అంగీకరిం చకపోవడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన భారతదేశంలో ఏకైక మంత్రి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని చెప్పారు. కాలాను గుణంగా ఈ చట్టం ఆంధ్రప్రదేశ్‌లో 1980లో, దేశంలో 2005లో అమలులోకి వచ్చిందన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లండ బాబురావు బమ్మిడి శ్రీరామ్మూర్తి తదితరులు మాట్లాడుతూ మహిళా సమస్య పరిష్కారం కోసం యుటిఎఫ్ నికరంగా కృషి చేస్తుందని తెలిపారు.

నీరజ సుబ్రహ్మణ్యం శిష్యుల సంప్రదాయం నృత్య ప్రదర్శన, పలువురు మహిళా ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను అలరించాయి. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతు లు అందజేయడం జరిగింది.

ఉద్యమ వార్తలు

**కాకినాడ**

కాకినాడ జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన పెదపూడి మండలం, జెడ్.పి.హెచ్.ఎస్. రామేశ్వరం నందు సహాధ్యక్షురాలు బి నాగమణి గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

సభాధ్యక్షురాలు నాగమణి గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, అదేవిధంగా పోరాటాల్లో కూడా మహిళలు భాగస్వామ్యం పెరిగినప్పుడు మాత్రమే అవి విజయవంతం అవుతాయని తెలియజేశారు.

అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి జె. సూర్యకుమారి గారు మాట్లాడుతూ మనదేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉన్నదని, మనదేశంలో ఉన్న వీరనారీమణుల గురించి పిల్లలకు తెలియజేసి వారిని కూడా భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు.

పెదపూడి మండల మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కె. తులసి గారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా విలువైనదని, స్త్రీలను అందరూ గౌరవించాలని తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

కాకినాడకు చెందిన అడ్వకేట్ శ్రీలక్ష్మి గారు మహిళా చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని, ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

సి.ఐ.టి.యు. జాతీయ ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ బేబి రాణి గారు మాట్లాడుతూ ఉద్యమాలను ఎవరూ అణచలేరని, ఒకవేళ అణచాలని చూస్తే వారే చిన్నబోతారని తెలియజేశారు. మహిళలకు ఆర్థిక , రాజకీయ స్వాతంత్రం వచ్చినప్పుడే వారు సంపూర్ణంగా ఎదగగలరని తెలియజేశారు. మహిళలకు 33% రిజర్వేషన్ చట్ట సభల్లో వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను అందరూ అవగాహన చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవమునకు వివిధ మండలాల నుండి విచ్చేసిన మహిళా ఉపాధ్యాయులందరికీ శ్రీ కాకర్ల సాయిబాబా గారు (ఎం.పి.పి.ఎస్., మధ్యగరువు) వారి సౌజన్యంతో పెదపూడి మండల శాఖ లంచ్ బాగ్స్ బహూకరించడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోనీ, జిల్లా మహిళా కార్యదర్శులు రామలక్ష్మి, కనకదుర్గాదేవి, జిల్లా కార్యదర్శులు పెద్దిరాజు,నాగరాజు, సీతారామయ్య, బాబా, శ్రీరాములు గార్లు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు సుమారు 230 మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి

తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8న నల్లజర్ల జిల్లా పరిషత్ ప్లస్ టు పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి ఎన్ భవాని నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి అరుణ కుమారి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నో కష్టాలు, ఓర్పులు అవమానాలు ఎదుర్కొని మహిళలు జరిపిన ఉద్యమాల ఫలితంగా ఈ రోజున కాస్తో కూస్తో హక్కులతో ఇలాంటి మహిళా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇంకా ప్రపంచవ్యాప్తంగా మహిళల మీద దాడులు, అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళల భద్రత రోజురోజుకీ కరువవుతోందన్నారు.

మహిళలంతా చైతన్యంతో, ఐక్యంగా మెలిగినప్పుడే సంపూర్ణ మహిళ వికాసం సాధ్యమవుతుందని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్ అరుణకుమారి పేర్కొన్నారు.

ఎంఈఓ టు బి భాగ్యవతి, స్థానిక సర్పంచ్ పల్లి జ్యోతి శ్రీ గ్రేటు ప్రధానోపాధ్యాయులు హిమ బిందు, నాగ శారద తదితరులు ప్రసంగించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఐడి కేడి రాజేశ్వరి రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ అనిత, నల్లజర్ల మండల యుటిఎఫ్ మహిళా సబ్ కమిటీ ఎస్ కృష్ణవేణి తదితరులు మహిళ పనిగంటలు పెంచడం పట్ల జరుగుతున్న మహిళా శ్రమదోపిడి గురించి వివరించారు. ఇంతకుముందు మహిళ ఉద్యమ గీతాల అలాపనలతో సభ మారుమోగింది మహిళ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక, క్రీడా పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఖ్యాతి గణించిన మహిళలు గురించి వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన అందర్నీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫోటోషూట్ లో మహిళా మణులు హుషారుగా పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పీ జయకర్, జిల్లా అధ్యక్షులు ఈ వి ఎస్.ఆర్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్, కోశాధికారి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు

మహిళల అభ్యున్నతికి సామాజిక ప్రజా ఉద్యమాలు దోహదం చేస్తాయని యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షురాలు ఎఎన్.కుసుమకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 9న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ఎస్ఆర్ పోలిశెట్టి భవనంలో మహిళా దినోత్సవ అభినందన సభ సిఐటియు, ఐద్వా, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగింది.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు బి.సుభాషిని అధ్యక్షతన జరిగిన ఈ సభలో కుసుమకుమారి మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు చట్ట సభల్లో అమల్లోకి రాకుండానే అన్ని రంగాల్లోనూ మహిళలు పురోగతి సాధిస్తున్నారని చెప్పారు. మనువాదపు భావజాలం నుంచి సమాజం అభివృద్ధి వైపు పయనించాల్సిన అవసరాన్ని ఉద్యమాలు తెలియజేస్తాయని చెప్పారు. మహిళలపై, చిన్నారులపై దాడులు, లైంగిక వేధింపులు పెరిగిపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక స్పృహ పెంచడం ద్వారానే మహిళలకు సమాన అవకాశాలు సాధ్యపడుతాయన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారిని ఆర్ ఆశ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చడంలో మహిళలు అగ్ర భాగాన నిలుస్తున్నారని, కుటుంబం కోసం శ్రమ చేసి ఉద్యోగ జీవితానికి కూడా న్యాయం చేయడంలో మహిళలు పాత్ర ఎనలేనిదన్నారు. మహిళలకు సమాజంలో గుర్తింపు, గౌరవం సమాన అవకాశాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సభలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు నిర్వాహకులు సాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. హైమావతి, ఎ.శ్యామలారాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్, అంగన్వాడీ యూనియన్ నాయకులు టి.రజిని, షమీమా, సిఐటియు నగర కార్యదర్శి ఎం.ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టిఆర్

మహిళలకు ప్రోత్సాహకాలు, సహకారం అందిస్తే సమాజాభివృద్ధికి మహిళలు తోడ్పాటు ను అందిస్తారని వక్తలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం, విజయవాడలో మహిళా దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉత్పత్తికి, శ్రమకు విలువ, సహనం, ఓర్పు, త్యాగం లాంటి అంశాలను సమాజానికి నేర్పిన స్త్రీ ని నేడు రెండవ తరగతి పౌరురాలిగా చూడడం సరికాదన్నారు. పాఠశాలలలో విద్యార్థులకు సమానత్వ భావన నేర్పాలని కోరారు. ఐకేర్ కంటి ఆసుపత్రి డాక్టర్ చిత్ర మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం మొత్తానికి ఆరోగ్యంని ఇస్తుందని తెలిపారు.

శ్రామిక మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఏ.కమల గారు మాట్లాడుతూ పాలకులు మహిళలపట్ల అనుసరిస్తున్న విధానాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. గంజాయి కి వ్యతిరేకంగా ప్రచారంలో భాగస్వామ్యం కావాలని కోరారు. యుటిఎఫ్ పూర్వ జిల్లా సహాధ్యక్షురాలు పి. భవాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ యస్ పి మనోహర్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యా ద్వారా మాత్రమే మహిళ సాధికారత సాధ్య పడుతుంది కావున విద్యా రంగ అభివృద్ధికి యు టీ ఎఫ్ నాయకత్వం కృషి చేయాలని కోరుతున్నాము అని చెప్పారు.

అనంతరం జిల్లాలో వివిధ మండలాల నుంచి విశిష్టమైన సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులని మహిళా ఉపా ధ్యాయులని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం అయింది. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా లో వివిధ మండలాల 30 మందిని సన్మాన ఉపాధ్యాయినిలను ఘనంగా సత్కరించడం జరిగింది.

జిల్లా రాష్ట్ర కౌన్సిలర్ పి.లీల, సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, శ్రీమతి పి.భవాని, జిల్లా కోశాధికారి కె.గంగ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యదర్శులు బి.సి.హెచ్.సూర్య నారాయణ, బి.రెడ్ స్టార్ బి.రమణయ్య, యన్ ముత్తయ్య ,కె.నాగేశ్వ ర రావు, పి.రామారావు, ఎం. లలిత, ఏ.భరత్, అబ్దుల్ హబీబ్, రాష్ట్ర కౌన్సిలర్ జే.సుధానందు, పూర్వ జిల్లా పూర్వ రాష్ట్ర కోశాధికారి కే సంజీవరెడ్డి, మండల నాయకులు కే.డి.వి.లక్ష్మి, కే.కృష్ణ, ఎస్ సూర్యనారాయణ, పి. రాంగోపాల్, ఎం.డి హసన్, మరియు మహిళా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకాశం

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏడు సెంటర్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

**చీమకుర్తి:** మార్చి 7న చీమకుర్తి పట్టణంలో మండల శాఖ ఆధ్వర్యంలో సహా అధ్యక్షురాలు ఉమా దేవి అధ్యక్షతన స్థానిక మండల యూటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సుమారు 70 మంది మహిళ ఉ పాధ్యాయులు 10 మంది పురుష ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు గారు శివాజీ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

**కందుకూరు పట్టణము:** యుటిఎఫ్ కందుకూర్ డివిజన్ ఆధ్వర్యంలో 5 మండలాలు సంయుక్తంగా కందుకూరు డివిజన్ ప్రాంతీయ కార్యాలయంలో మార్చి 8న నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి శ్రీమతి లేనిన అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి పొంన్న గంటి వెంకటేశ్వర్లు కందుకూరు టౌన్ ప్రెసిడెంట్ కొండప నాయుడు మరియు పట్టణ సిఐటియు నాయకురాలు సల్మా,ఐద్వా నాయకులు జెవివి నాయకులు మాల్యాద్రి మరియు మహిళా ఉపాధ్యాయులు 60 మంది పురుష ఉపాధ్యాయులు 10 పదిమంది విద్యార్థులు 5 మంది పాల్గొనడం జరిగింది.

**ఒంగోలు నగరము:** యుటిఎఫ్ ఒంగోలు జిల్లా కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా సహాధ్యక్షరాలు శ్రీమతి జి ఉమామహేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శు లు ఎం సంధ్యారాణి వైఎస్ ఎన్ జ్యోతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పమిడి రాజ సులోచన సాంస్కృతిక విభాగం కమిటీ కన్వీనర్ కటకం జగదీశ్వరి సుమారు 80 మంది మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ ఆంకాలజిస్ట్ సర్జరీ విభాగం అధిపతి నారు రమణారెడ్డి గారు మహిళలలో క్యాన్సర్ పై అవగాహన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళలకు వివరించారు ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీమతి అను శ్రీ గారు మహిళల్లో ఆరోగ్య సమస్యల మీద అవగాహన కల్పించారు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి వీరాంజనేయులు జిల్లా సహాధ్యక్షులు వై వెంకట్రావు జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

**దర్శి:** దర్శి పట్టణంలో శ్రీమతి వి ధనలక్ష్మి అధ్యక్షతన యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా సదస్సులో 36 మంది మహిళలు 22 మంది పురుషులు హాజరైనారు ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ సంధ్యారాణి హాజరైనారు అనంతరం విద్యార్థులచే కోలాటం ప్రదర్శించినారు.

**బల్లి కురవ:** యుటిఎఫ్ బల్లికురువ ఆధ్వర్యంలో బల్లి కురవ హై స్కూల్ నందు శ్రీమతి చందోలు ముంతాజ్ అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. మహిళా ఉ పాధ్యాయులు 25 మంది పురుష ఉపాధ్యాయులు పదిమంది హాజరైనారు ఈ కార్యక్రమానికి కేజీబీవీ మున్సిపల్ సరళ గారు, జిల్లా కార్యదర్శి పి రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరైనారు.

**అద్దంకి సెంటర్:** యుటిఎఫ్ అద్దంకి మరియు రోటరీ క్లబ్ అద్దంకి సింగరకొండ కలిసి సంయుక్తంగా బాచిన పూర్ణచంద్రరావు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 50 మంది మహిళలు 15 మంది పురుషులు హాజరైనారు. ముఖ్యఅతిథిగా ముండ్లమూరు సహాధ్యక్షురాలు సిహెచ్ హిమజ్యోతి, అద్దంకి సహాధ్యక్షురాలు రేష్మ హాజరైనారు. ఈ సమావేశంలో ముండ్లమూరు అద్దంకి మండల శాఖ మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు రాష్ట్ర కౌన్సిలర్ జి కోటేశ్వరరావు హాజరైనారు.

**కారు మంచి మోడల్ స్కూల్:** టంగుటూరు మండలం కారు మంచి మోడల్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి బాలకోటయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో నలుగురు మహిళ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువతో సత్కరించినారు పై కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై పాల్గొన్నారు సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**మార్కాపురం**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మార్కాపురం జిల్లా కనిగిరి డివిజన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో దాదాపు150 మంది మహిళలు పాల్గొనిరి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజారహంతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ మద్దాళి రాము, మార్కాపురం జిల్లా సహాధ్యక్షురాలు ఎస్ ఉమామహేశ్వరి పిల్లల డాక్టర్ గీత గారు హాజరైరి. ప్రధాన వక్తలుగా సృజన సరోజినీ గీత రాజ్యలక్ష్మి స్వప్న ఉమామహేశ్వరి విజయలక్ష్మి సుబ్బలక్ష్మి మొ॥ ప్రసంగించారు.

ఆధునిక కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు చట్టపరంగా ఆచరించవలసిన విషయాలు, మహిళలకు సంబంధించిన సమస్యలు వాటి పరిష్కారాల గురించి చర్చించరి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించడంలో మహిళల పాత్ర పై సృజన గారు చాలా చక్కగా వివరించారు

ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు శ్రీమతి పి పోలమ్మ గారు పదివేల రూపాయలు, శ్రీమతి ఎం.వి సుబ్బలక్ష్మమ్మ గారు 11 వేల రూపాయలు శ్రీమతి షేక్ దిల్షాద్ గారు పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహకారం అందించరి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కనిగిరి డివిజన్ యుటిఎఫ్ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించిరి.

**నెల్లూరు**

మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నెల్లూరు నందు మహిళా విభాగం జిల్లా కన్వీనర్ ఎం. వాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య గారు మహిళలు ఆరోగ్యము అనే అంశంపై మహిళలలో అవగాహన కలిగించడం జరిగింది. ప్రముఖ అడ్వకేట్ ఎస్.కె. రోషి మహిళలు చట్టాలు అనే అంశంపై అవగాహన కలిగించడం, డైటీషియన్ డాక్టర్ రేవతి ప్రహర్షిత ఆరోగ్యము ఆహారము పాటించవలసిన నియమాలు వ్యాయామం మొదలు అంశాలపై మహిళలలో అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి శ్రీదేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ రమాదేవి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి సుభాషిని జిల్లా కార్యదర్శిలు కే భారతి ఆర్ శైలజ జిల్లా అధ్యక్షులు వీవీ శేషులు,జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఖాజావలి కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఇ.బాలరాగయ్య, కె.అనిల్ కుమార్, ఎన్. సురేంద్రబాబు కె.శ్రావణ్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలోని కావలి కోవూరు పొదలకూరు ప్రాంతీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

**తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో జీవకోన నందలి విశ్వం విద్యా సంస్థల యందు ఘనంగా జరపడం జరిగినది. ఈ సభకు అధ్యక్షులుగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఈ. గీతమ్మ వ్యవహరించగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పి సాయి లక్ష్మి ,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో ఆధునిక కాలంలో కూడా మహిళల పట్ల వివక్షత కొనసాగుతా ఉంది దీనిని ఎదిరించడం కేవలం స్త్రీలు మాత్రమే కాదు వివక్షతను తొలగించి సమానత్వపు ఆలోచనలతో స్త్రీ పురుషులు ఇరువురు ముందుకు నడవాలని, మహిళల మీద హింస సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్నదని హింసను తగ్గించడంలో సమాజం మొత్తం జోక్యం చేసుకొని వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, స్త్రీ పురుషులు ఒకరి పట్ల ఒకరు గౌరవపూర్వకంగానూ సమానత్వపు ధోరణితోనూ వ్యవహరించడం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవానికి కానుకగా గ్యాస్ బండ పై 150 రూపాయలు పెంచడం చాలా దారుణమని ఎన్నికల మేనిఫెస్టోలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం ఈరోజు గ్యాస్ బండమీద 150 రూపాయలు పెంచడం అంటే ఇచ్చిన హామీకి తూట్లు పొడిచినట్లేనని ధరలు అధికంగా ఉన్నాయని మద్యం వల్ల కుటుంబాలు చితికి పోతున్నాయని అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం "గివ్ అండ్ గెయిన్" అనేటువంటి థీమ్ తో జరపాలని ఆడవాళ్ళకి అవకాశాలు ఇవ్వడం ద్వారా వాటిని ఉపయోగించిన అనంతరం ఫలితాలను సమాజానికి అందిస్తారని అలా అందించి నటువంటి అనేక అంశాలు మన ముందు ఉన్నాయని అంతరిక్షం లోకి వెళ్లిన మహిళ తను చేసిన పరిశోధనల వల్ల ఈ సమాజ అభివృద్ధి జరిగిందని ఒలింపిక్స్లో పాల్గొన్న మహిళల ద్వారా దేశానికి, ప్రపంచానికి కీర్తిని తీసుకొచ్చారని ఆపరేషన్ సింధూర్ నందు మహిళ ఆఫీసర్లు పాల్గొని విజయవంతంగా సర్జికల్ స్ట్రైక్ జరిపి శత్రువులను తరిమివేశారని, మహిళలు క్రికెట్లో పాల్గొని ఇండియన్ మహిళలు పథకాలు సాధించారని ఇలా చెప్పుకుంటూ పోతే ఏ రంగంలో మహిళలకు అవకాశం కల్పించిన తనని తాను ప్రూవ్ చేసుకుంటూ దాని ఫలితాలను సమాజానికి అందిస్తున్నారని కనుక ఆడవాళ్లకు అన్ని రంగాలలో ఆకాశం ఇవ్వాలని చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే విధంగా వేగంగా చర్యలు




అమరజీవి అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సభ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ సంఘం సభ్యులకు "యుటియఫ్ సంరక్ష" అనే పథకం ప్రారంభించింది. కుటుంబ సంక్షేమ పథకంలోని సభ్యులకు మెడికల్ క్యాంపు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం దీని సంకల్పం. దీనిలో భాగంగా రాష్ట్ర కుటుంబ సంక్షేమ పథక సభ్యులకు బి.పి., షుగరు, గుండె, కొలెస్ట్రాల్, క్రియటిన్, కంటి పరీక్షలు నిర్వహిం చేందుకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు.

మెడికల్ క్యాంపును రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, పూర్వపు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రారంభించగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ట్రస్ట్ హాస్పిటల్ - కాకినాడ, శ్రీ సూర్య ఐ-హాస్పిటల్ - కాకినాడ వైద్యులు, సిబ్బంది సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, పూర్వపు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్, కోశాధికారి ఆర్.మోహనరావు, సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, కె.ఏ.ఉమామహేశ్వరరావు, వి.శ్రీలక్ష్మి, ఎస్.కిషోర్‌కుమార్, టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి, పి.జయకర్; కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, విజయవాడ, గుంటూరు జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, సంక్షేమ పథకం డైరక్టర్లు బి.కనకారావు, నగేష్, విజయరామ రాజు, పాల్గొన్నారు.

తీసుకోవాలని సమాజంలో జరుగుతున్నటువంటి హింసను వ్యతిరేకించాలని, కోర్టుల్లో సత్వరాన వారికి తగిన న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి అవనిగడ్డ పద్మజ మాట్లాడుతూ వంటింటిని సామాజికరించడం వలన మహిళలకు వంట పని తగ్గి ఆర్థిక రంగంలో మరింత జోక్యం చేసుకొని పనిచేయడానికి రాజకీయాలలో ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని పిల్లల పెంపకం మహిళల మీదే భారం కాకూడదని మొత్తం కుటుంబం దాన్ని అందుకోవాలని తెలియజేశారు.

విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వ చందన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు విద్యారంగంలో పురుషుల కంటే ముందు న్నారని ఇటీవల జరుగుతున్నటువంటి ఐఏఎస్ ఐపీఎస్ లో మహిళల యొక్క భాగస్వామ్యం పెరిగిందని వారి వారి పనిలో నైపుణ్యం పెరగడంతో పాటు లంచగొండితనానికి తావు లేకుండా మహిళలు పనిచేస్తున్నారని మహిళలను కొనియాడడం జరిగినది.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జీజే రాజశేఖర్ గారు మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని యుటిఎఫ్ నాయకత్వ స్థాయిలో మహిళలను ఎంకరేజ్ చేస్తూ వారికి తగిన గౌరవాన్ని అందిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ ఎం జయంతి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాల రెడ్డి గౌరవ అధ్యక్షులు దండు రామచంద్రయ్య, కార్యవర్గసభ్యులు బి హరిప్రసాద్, వయ్యాల మధు, కార్యదర్శులు ఆదినారాయణ, సురేష్, గోవర్ధన్ రెడ్డి, శివ ప్రసాద్, ఫణీంద్ర కుమార్ యాదవ్, కె మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమేష్ నాయుడు, ఆర్ నాగరాజు, మహిళా నాయకులు ఓ.దీపిక,సౌజన్య, శాంతి ప్రియ, లక్ష్మి, శశికళ పాల్గొన్నారు. అనంతరం సామాజికంగాను విద్యారంగం లోనూ విశేష కృషి సల్పినటువంటి ఉపాధ్యాయనీయులకు మహిళా దినోత్సవ అవార్డులను ప్రధానం చేయడం జరిగినది. మణిపాల్ హాస్పిటల్ నుండి డాక్టర్ పూజా మ్యాచ్య గైనకాలజిస్టు, వినయ్ రాయ్, డాక్టర్ నవీన్ ఆర్థో మరియు వివేకానంద తరపున మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది.



| ఐక్యఉపాధ్యాయ | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సంוల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సంוలు) | రూ. | 850.00 |

| ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# సభలు - సమావేశాలు

## శ్రీకాకుళం

ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని గ్రామాల్లో, పట్టణాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్కుమార్ అన్నారు.

శ్రీకాకుళం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బ్యారర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడి అంటే నాలుగు గోడలు, నల్లబల్ల, సుద్దముక్క మాత్రమే కాదని, పిల్లల భవిష్యత్ను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దే అక్షరాలయమని అన్నారు. అందరమూ చదివింది ప్రభుత్వ బడిలోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వ బడి మంచి, చెడుల జ్ఞానం జయాపజయాలను ఒకే విధంగా చూసే దృఢ సంకల్పం అలవర్చిం దన్నారు. కులం, మతం ధనిక, పేద తేడాలేని సమానత్వ ఆలోచ నలకు పునాది పడిందన్నారు. ఈ బడిలోనే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, అబ్దుల్కలాం వంటి ప్రపంచం గర్వించదగ్గ మేధావులం దరూ చదివారని అన్నారు.

ఈ బడిలోనే పాఠాలు అర్థమయ్యే రీతిలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన బోధన చిన్నతనంలోనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా సాధన, ఉన్నత విద్యతోపాటు యూనిఫాం, పుస్తకాలు, నోట్బుక్స్, బూట్లు, మధ్యాహ్న భోజనం, అందమైన తరగతి గదులు, ఆట స్థలం, పరిశుభ్రమైన వాతా వరణంతో సర్వాంగ సుందరంగా ఉండే ప్రదేశం ప్రభుత్వ బడులని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి, గౌరవాధ్యక్షులు కె. వైకుంఠరావు, సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, వై.ఉమాశంకర్, కోశాధికారి పి.సూర్యప్రకా శరావు, జిల్లా కార్యదర్శులు డి.ప్రకాశ రావు, జి.నారాయణరావు, బి.శంకరరావు, జి.సురేష్, టి.భాస్కర రావు, ఎం.మురళి, ప్రకాష్, గణపతిరావు, జైరామ; ఎం.వి.రమణ, బి.గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

## విజయనగరం

ఆర్థిక సమస్యలు సాధనకు యుటిఎఫ్ పోరుబాట పట్టనుందని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ భవనంలో జిల్లా శాఖ అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా రెడ్డి మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని సంరక్షించే బాధ్యతను యుటిఎఫ్ తీసుకుందని బడి ఈడు పిల్లలు అందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలియ జేశారు. ఉపాధ్యాయుల 12వ వేతన సంఘం నియమించడం మొదలైన ఆర్థిక డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తలందరూ పోరాట కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కమి టీలు ఏర్పరిచి ప్రచారాన్ని నిర్వహించాలని, తల్లిదండ్రులను కలిసి వారికి కరపత్రాలు ఇచ్చి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం కోసం కృషి చేయాలని అన్నారు. ఆర్థిక డిమాండ్ల సాధన కోసం మార్చి 24న నియోజకవర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ఏప్రిల్ 1,2 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్రస్థాయిలో నిరాహార దీక్షలు, ఏప్రిల్ 28న “చలో సెక్రటేరియట్” పోరాట కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని చెప్పారు.

ఉద్యమ వార్తలు

సీనియర్ నాయకులు డి.రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రజలలో నమ్మకం కలిగించే విధంగా ఉపాధ్యా యుల బోధన ఉండాలని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాల కంటే నాణ్యమైన విద్యను ప్రభుత్వ ఉపాధ్యా యులు అందిస్తారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సభ్యులు జెఆర్సి పట్నాయక్, రాష్ట్ర నాయకులు జేఆర్వికే ఈశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, సహాధ్యక్షులు పార్వతి, ప్రసన్నకుమార్, జిల్లా కోశాధికారి సిహెచ్ తిరుపతి నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.కస్తూరి, రాష్ట్ర కౌన్సిలర్లు సత్య శ్రీనివాస్, బిబిఎల్ మాధవీలత, జిల్లా కార్యదర్శి ఎన్.శంకర్, రాజారావు, సూర్యా రావు, ఎస్. వెంకట్రావు, పూడి మహేష్, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలూరు

ఆర్థిక అంశాల సాధన కోసం యుటిఎఫ్ రణభేరి 3.0 పోరాట కార్యక్రమాలు, ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్వమెంట్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా

కార్యాలయంలో నిర్వహించిన యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాలపై ఇప్పటివరకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రెండు దశలలో పోరాటాలు నిర్వహించామని, ముఖ్యమంత్రికి లక్ష పోస్ట్ కార్డులను పోస్ట్ చేయటం, రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు, మంత్రులకు ప్రాతినిధ్యాల ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఫిబ్రవరి 17వ తేదీ రణభేరి 2.0 పేరుతో చలో విజయవాడ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 16,000 మంది ఉపాధ్యాయులు హాజరై నిరసన తెలియజేశారని తెలిపారు.

ఇంత నిరసన వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వ వైఖరిలో మార్పు లేని కారణంగా మార్చి, ఏప్రిల్ నెలలో ఆర్థిక అంశాల సాధన కోసం, పిఆర్సి కమిషనర్‌ను నియమించడం కోసం, ఐఆర్ విడుదల చేయుడానికి, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లు చెల్లింపు తదితర డిమాండ్లతో ఉద్యమం కొనసాగింపుగా రణభేరి 3.0 కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా మార్చ్ 24వ తేదీ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒకరోజు నిరాహార దీక్ష, ఏప్రిల్ 1,2 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో రెండు రోజులు నిరాహార దీక్షలు, ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర స్థాయిలో 5 రోజుల నిరాహార దీక్ష, ఏప్రిల్ 28 చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా నుండి పెద్ద ఎత్తులో పాల్గొంటారని తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి యుటిఎఫ్ రాష్ట్ర సంఘం సంఘం పిలుపులో భాగంగా యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రం మొత్తం యుటిఎఫ్ శ్రేణులు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తూ, గ్రామాలలో విద్యార్థుల తల్లి దండ్రులను కలుస్తూ ప్రభుత్వ బడుల అవశ్యకత, ప్రభుత్వ బడిలో నిర్వహించే కార్యక్రమాలను తెలియజేస్తూ విద్యార్థులను ఎక్కువ మందిని ఈ సంవత్సరం పాఠశాలలో చేర్పించడానికి యుటిఎఫ్ క్యాడర్ మొత్తం మార్చి, ఏప్రిల్ నెలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే ప్రతి సమస్యలో యుటిఎఫ్ అండగా ఉంటుందని, ఒకవైపు ఆర్థిక అంశాలపై పోరాటం చేస్తూనే మరొకవైపు ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవి. శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, జిల్లా కోశాధికారి జీవి రంగమోహన్, జిల్లా కార్యదర్శులు ఎ.విక్టర్, అల్లాడి రాజు పాల్గొన్నారు.

### ఎన్‌టిఆర్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత నెల 17న చలో విజయవాడ నిర్వహించినా ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో రణభేరి 3.0 పేరుతో దశల వారీ పోరాటం చేస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహర్ కుమార్ తెలిపారు. ఆదివారం విజయవాడ యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా మనోహర్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా పిఆర్సి కమిటీ వేయని పరిస్థితి ఉందన్నారు. ఈ కాలంలో ఒక డిఎతో సరిపెట్టిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల 24న నియోజక వర్గ కేంద్రాల్లో నిరాహార దీక్ష చేపట్టాలని, ఏప్రిల్ 2, 3 తేదీల్లో జిల్లా కేంద్రంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు, 15 నుండి 19 వరకు రాష్ట్రస్థాయిలో ఐదు ప్రాంతాల్లో రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 28న చలో సెక్రటేరియట్ తలపెట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, పి.భవాని, కోశాధికారి కె.గంగరాజు, కార్యదర్శులు సూర్యనారాయణ, రెడ్ స్టార్, రమణయ్య, ముత్తయ్య, నాగేశ్వరరావు, లలితశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు

రాబోయే విద్యా సంవత్సరం కోసం వెంటనే అడ్మిషన్ కాంపెయిన్ ప్రారంభించాలని యుటిఎఫ్ పిలుపునిచ్చిందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు రాజశేఖరావు, కళాధర్ తెలిపారు.

యుటిఎఫ్ గుంటూరు జిల్లా కార్యాయలంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు వ్యక్తి, కుటుంబం, సమాజం పట్ల సరైన అవగాహన కలిగించేది ప్రభుత్వ బడి అని తెలిపారు. గాంధీ నెహ్రూ అంబేద్కర్, అబ్దుల్ కలాం లాంటి ప్రపంచం గర్వించదగ్గ మేధావులు అందరూ ప్రభుత్వ బడిలోనే చదివారనే విషయాన్ని గమనించాలని కోరారు. ఈరోజు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వ బడి ద్వారానే అభివృద్ధి చెందారని తెలిపారు. నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు అలవర్చేది ప్రభుత్వ బడి ద్వారానే సాధ్యపడు తుందని తెలిపారు. ప్రభుత్వ బడి ప్రజలందరి సంపదని ఈ సంపదను రక్షించుకోవాల్సిన పని సమాజం తీసుకోవాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తల్లిదండ్రు

లకు ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కలిగించి ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏఎన్ కుసుమకుమారి మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వ బడి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబ డిందని పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు ఉచితంగా అందించ బడుతుందని తెలిపారు. ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. బడి-ఈడు గల పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించడానికి ఉపా ధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు.

యుటిఎఫ్ ప్రచురణల విభాగం చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ యుటిఎఫ్ చేస్తున్న ప్రభుత్వ బడి అభివృద్ధి కార్యక్రమం లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతిని ధులు ప్రజా సంఘాలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, షకీలా బేగం, తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొనే బాధ్యత తల్లి దండ్రులు, ఉపాధ్యాయులదేనని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బడిలో చేర్చాలని అన్నారు. పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వ బడులు ప్రైవేటు బడులకు దీటుగా ఉన్న పరిస్థితులు వివరించాలని అన్నారు. పిల్లల నమోదుకు కృషి జరగకపోతే ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగై బడుగు, బలహీన, పేద వర్గాల పిల్లలకు విద్య దూరమయ్యే పరిస్థితులు వస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా బాపట్ల కొత్త బస్టాండ్ కూడలిలో 'ఊరి బడిని కాపాడుకుందాం, పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిం చండి' అనే పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాస రావు, సహాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పద్మ, కోశాధికారి మచ్చ వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సిద్ధం పాపారావు, జిల్లా కార్యదర్శులు వినోద్ బాబు, హరిప్రియ, రాజేష్, బి బిక్షాలు బాబు, భవనం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దాల సురేష్, సీతారామరాజు, కుటుంబ సంక్షేమ పథక డైరెక్టర్ హుస్సేన్ సాహెబ్, మాల్యాద్రి, మండల, పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రకాశం

ప్రకాశం జిల్లాలో విడుదలైన ఉపాధ్యాయుల ప్రమోషన్ సీనియార్టీ జాబితా అసంబద్ధంగా, తప్పులతో నిండినదిగా ఉందని యుటిఎఫ్ జిల్లా శాఖ తీవ్రంగా ఆక్షేపించింది. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

ప్రమోషన్ పొందిన వారు, రిటైర్ అయిన వారి పేర్లను సరిచేయ కుండా యథాతథంగా జాబితాలో ఉంచడాన్ని ఖండించింది. 2002 నవంబరులో పదోన్నతులు పొందిన ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ ఉపా ధ్యాయుల సీనియార్టీని మెరిట్ ప్రాతిపదికన రూపొందించి హెచ్ఎం సీనియార్టీ జాబితాలో చేర్చాల్సి ఉండగా చేయలేదని పేర్కొంది. స్కూల్ అసిస్టెంట్, సెకండ్ గ్రేడ్, పీఎస్ హెచ్ఎం జాబితాలను టీఐఎస్ ఆధారంగా 'డేట్ ఆఫ్ జాయినింగ్' ప్రకారం రూపొందించడం సరైంది కాదని, వెంటనే తప్పులు సవరించి హైస్కూల్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ సీనియార్టీ జాబితాలను ప్రకటించాలని రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, జిల్లా అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై సంయుక్తంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనే లక్ష్యంతో 'ఊరి బడిని కాపాడుకుందాం' నినాదంతో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. సీనియర్ నాయకులు డి. వీరాంజనేయులు అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ యుద్ధాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు స్వరం వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు వై. వెంకట్రావు, ఉమా మహేశ్వరి, కోశాధికారి ఎన్. చిన్నస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. రాజసులోచన, జే. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు

మార్చి 3న జిల్లా విస్తృత కార్యదర్శి వర్గ సమావేశము జిల్లా అధ్యక్షులు వివి శేషులు గారి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరావు గారు హాజరైనారు. ఈ సమావేశంలో బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం- మన ఊరి బడిని కాపాడు కుందాం, మార్చి 15వ తేదీ లోపల అన్ని మండల శాఖలు సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ మండలంలో నిర్వహించుటకు తగు నిర్ణయాలు, మండల కమిటీ నుండి కాంప్లెక్స్ కు బాధితులు కేటాయించుకుని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులని కరపత్రం ద్వారా కలవడం కార్యక్రమానికి సహకరించమని కోరడం, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల గురించి తెలియజేస్తూ మైక్ ప్రచారం, మండల కమిటీ నాయకులను ఒకటి రెండు గ్రామాలను ఇంటింటి ప్రచారం నిమిత్తం బాధ్యతలు కేటాయించడం, గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను కరపత్రం ద్వారా కలిసి

బడి ఈడు పిల్లలందరిని గుర్తించి నమోదు చేసుకోవడం, ప్రభుత్వ పాఠశాలలో చేర్చుటకు కృషి చేయటం చేయాలి.

పిఆర్.సి., ఐ.ఆర్. మరియు ఇతర ఆర్థిక అంశాలు పరిష్కారం కోసం క్రింది దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయాలి. మార్చి 24వ తేదీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేయాలి. ఈ కార్యక్రమంలో దీక్షా శిబిరంలో కనీసం వంద మందికి తగ్గకుండా సమీకరించుకోవాలి. ఏప్రిల్ 1,2 తేదీలలో జిల్లాస్థాయిలో రెండు రోజుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి. ఏప్రిల్ 15 నుండి 19 వరకు జరిగే రాష్ట్రస్థాయి నిరాహార దీక్షలో 18వ తేదీన మన జిల్లా నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు దీక్షా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలి. ఏప్రిల్ 28వ తేదీ చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలి. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో యుటిఎఫ్ కార్యాలయం నందు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలను సమీకరించి జయప్రదం చేయుటకు మండల శాఖలు కృషి చేయాలి. మార్చి 9 10 తేదీలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రాంతీయ కేంద్రాలలో మహిళా సదస్సులు నిర్వహించాలి.

ఏప్రిల్ 21వ తేదీ యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి గారి వర్థంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు అన్ని ప్రాంతీయ కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలి.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి. శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రమాదేవి, ఎన్. మధుసూదన్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్.కె. ఖాజావలి, పి. సుభాషిని, మరియు జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్స్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జిల్లా కుటుంబ సంక్షేమ బోర్డు సభ్యులు హాజరైనారు.

### చిత్తూరు

చిత్తూరు నగరంలోని యుటిఎఫ్ భవనంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు అధ్యక్షతన కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మి రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రణభేరి 2.0 పేరుతో విజయవాడలో ధర్నా చౌక్‌లో 16 వేలమంది యుటిఎఫ్ కార్యకర్తలతో చేసిన ధర్నా వలన ప్రభుత్వంలో కదలిక లేదు. కానీ ఏపిజెఏసీలో కదలిక వచ్చిందని అన్నారు.

రణభేరి 3.0 ద్వారా ప్రభుత్వంను కదిలించే విధంగా యుటిఎఫ్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం మనముందు ఉన్న తక్షణ కర్తవ్యం ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులను చేర్పించడం, ఊరి బడులను కాపాడుకోవడమేనని అన్నారు. ప్రతి యుటిఎఫ్ కార్యకర్త రోజు మీరు పనిచేసే గ్రామంలో డోర్ టూ డోర్ క్యాంపెన్ చేసి ఎన్‌రోల్‌మెంట్ పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ రణభేరి 3.0ను జయప్రదం చేయటంలో భాగంగా మార్చి 24వ తేదీన నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గ నిరసన ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని, ప్రతి మండలంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించాలన్నారు. అలాగే రాబోవు విద్యాసంవత్సరం మే నెలలో పదోన్నతులు బదిలీలు, జరుగుతాయని విద్యాశాఖ ప్రకటించిన సీనియార్టీ లిస్టులో అనుమానాలు ఉంటే వెంటనే జిల్లా విద్యా శాఖాధికారికి అప్పిలు చేసుకుని పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. 2008 డిఎస్సీకి ముందు జాయిన్ అయిన టీచర్స్కి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, టెట్ పరీక్షలు సంవత్సరానికి రెండు సార్లు పెట్టాలని, 35 మార్కులకే పాస్ చేయాలని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మనిగండన్, జిల్లా గౌరవాధ్యక్షులు కే. సదాశివరెడ్డి, సహాధ్యక్షులు ఎస్ రెహనా బేగం, డి. ఏకాంబరం, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.సోమశేఖర నాయుడు, ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు బి. ఈశ్వర మహేంద్ర, ఎం.పార్థసారథి, ఎం. శ్రీనివాసులు, పిసి. బాబు పాల్గొన్నారు.

### కడప

పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్‌బాబు పేర్కొన్నారు.

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం' అనే అశంపై ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభి వృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదంలోకి నెడుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.

సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుంచి

పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. జిఒ 117ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జిఒ 117 స్థానంలో జిఒ 20ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకు నేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు.

ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమ వుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ యాప్‌ల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేయడంలో పాలకవర్గాలు కుట్రపూరితంగా వ్యవహస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాఠశాలల్లో ఉదయం ఒక గంటపాటు, సాయంత్రం ఒక గంటపాటు అదనంగా పనిచేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.గోపీనాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. కృష్ణా రెడ్డి, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివప్రసాద్, డివైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ముడి యం చిన్ని, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి. కంచిరెడ్డి, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ. లాజరస్, గోపవరం మండల కార్యదర్శి ఎం. రామచంద్రయ్య, ట్రెజరర్ బి. ఓబన్న, సహాధ్యక్షుడు వై.వెంకట రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహులు, కొండయ్య, మహమ్మద్ గౌస్, ఆర్.రమణ, బాల ఓబన్న, ప్రసాద్, ఆర్.రాజా, ఎం.గుర్రయ్య, కె.మురళీ కృష్ణ పాల్గొన్నారు.

### మదనపల్లి

యూటీఎఫ్ 12వ పీఆర్సీ నియమించకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుండి పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్న ప్పటికీ కనీసం పిఆర్‌సి చైర్మన్‌ను ఇప్పటికీ నియమించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికల వాగ్దానంలో భాగంగా పిఆర్‌సి కమిషనర్‌ను నియమిస్తానని హామీ ఇచ్చి మర్చిపోవడం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏ పాటిదో తేటతెల్లమయిందని వాపోయారు. బడ్జెట్‌లో కూడా పిఆర్‌సి, డీఏ బకాయిలపై ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు.

ప్రభుత్వ నిరసనగా మార్చి 24న నియోజకవర్గ స్థాయిలో స్థాయిలో నిరాహారదీక్షలు, నిరాహారదీక్షలు, ఏప్రిల్ ఏప్రిల్ 1,2న 1,2న జిల్లా జిల్లా కలెక్టరేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు, ఏప్రిల్ 15 నుండి 19 వరకు విజయవాడలో రాష్ట్రస్థాయి నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికీ స్పందన రాకపోతే ఏప్రిల్ 28న వేలాదిమంది ఉద్యోగులతో 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. పిఆర్‌సి మరియు పెండింగ్ బకాయిల కొరకు యుటిఎఫ్ చేపట్టిన దశల వారి పోరాటానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు మద్దతుగా పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే హేమలత, జిల్లా సహాధ్యక్షులు రవి ప్రకాష్, జిల్లా కోశాధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, ఆదినారాయణ, ఆనందరెడ్డి,మహదేవయ్య, అక్రమ భాష, దావుద్దీన్, విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ నాయుడు మున్సిపల్ సిబ్ కమిటీ కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

బడికి రాని పిల్లలను గుర్తించి చేర్పించి ప్రభుత్వ విద్య బలోపేతంలో భాగస్వామ్యం కావాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప అధ్యక్షతన పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం. ఊరి బడిని కాపాడుకుందాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బడులను బాగు చేసినా ఉపాధ్యాయులను నియమించలేదని తెలిపారు. హాజరు శాతం పెరిగిందని చెప్పారే తప్ప చదువు నాణ్యతను పట్టించుకోలేదని విమర్శించారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు యుటిఎఫ్ కంకణం కట్టుకుందన్నారు. నిబద్ధత కలిగిన యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యా యులు అంకితభావంతో విధులు నిర్వర్తించి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తెలిపారు. బడికి రాని పిల్లల తల్లిదండ్రులను చైతన్యపరిచి బడికి పంపేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులు బలోపేతమైతేనే ఉపాధ్యాయులకు మనుగడ ఉంటుందన్నది ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కారమే కాకుండా ప్రభుత్వ బడుల సంరక్షణ కూడా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈనెల 10వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని, ఉపాధ్యాయుల సమస్యలపై అప్పట్లోగా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. లేకపోతే ఉద్యమాలకు సంసిద్ధం కావాలని తెలిపారు. మండల స్థాయిలో సదస్సులు నిర్వహించి పిల్లలను బడిలో చేర్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

యుటిఎఫ్ నాయకులు సుబ్బారెడ్డి, సురేష్ బాబు, వెంకటేష్, కృష్ణమూర్తి గౌడ్, ఆవుల బసప్ప, జగన్, మల్లికార్జున ఉన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

HOLIDAYS - Declaration of General Holiday on the Occasion of Eid-Ul-Fitr (Ramzan) on 21.03.2026 (Saturday) instead of 20.03.2026 (Friday) -Notification - Issued.

**GENERAL ADMINISTRATTON (POLL.B) DEPARTMENT**

**G.O.RT.No. 612 Dated: 19-03-2026**

**Read the following:**

1. G.O.Rt.No.2276, G.A.(Poll.B) Department, dated: 04.12.2025.
2. From the Chief Executive Officer (FAC), AP State Waqf Board. Vijayawada F.No.F1/21/2016-AP, Dated: 19.03.2026.

**ORDER:**

In the G.O. 1st read above, Government have issued orders declaring 20.3.2026 (Friday) as General Holiday on the occasion of Eid-Ul-Fitr (Ramzan)

2. In the letter 2nd read above, the Chief Executive Officer (FAC), Andhra Pradesh State Waqf Board. Vijayawada, has submitted that the General Holiday for Eid-Ul-Fitr (Ramzan) is likely to be observed on 21-03-2026, based on the sighting of the moon, instead of 20-03-2026 as indicated in the Government Calendar and requested that the General Holiday for Eid-Ul-Fitr (Ramzan) be rescheduled to 21-03-2026 in place of 20-03-2026 and solicited favorable orders.

3. The Government, after careful consideration of the matter, have decided to change the General Holiday on the occasion of Eid-Ul-Fitr (Ramzan) on 21.03.2026 (Saturday) instead of 20.03.2026 (Friday). Accordingly, the following notification is issued and shall be published in the extra-ordinary Gazette of Andhra Pradesh State:-

**NOTIFICATION**

In partial modification of the orders issued in G.O.Rt.No.2276, G.A. (Poll.B) Department, dated: 04.12.2025, wherein notifying the General Holidays and Optional Holidays, the Government hereby declare 21.03.2026 (Saturday) as General Holiday on the occasion of Eid-Ul-Fitr (Ramzan) instead of 20-03-2026 (Friday).

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**G. SAI PRASAD**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Transfers and Postings of certain IAS Officers – Orders – Notified.

**GENERAL ADMINISTRATION (SC.A) DEPARTMENT**

**G.O.RT.No. 627 Dated: 20-03-2026**

***

**ORDER:**

The following transfers and postings of certain IAS Officers are ordered with immediate effect:

1) The services of Sri K.Kanna Babu, IAS (2006), Commissioner, A.P Capital Region Development Authority (APCRDA) are withdrawn from the Municipal Administration & Urban Development Department and he is posted as Commissioner of Civil Supplies & E.O. Secretary to Government, Consumer affairs, Food & Civil Supplies duly relieving Sri Saurabh Gaur, IAS (2002) from FAC of the said post.

2) Sri Vijay Rama Raju V, IAS (2012), Director, School Education is transferred and his services are placed at the disposal of Municipal Administration & Urban Development Department to post him as Commissioner, A.P Capital Region Development Authority (APCRDA). The Secretary to Govt., School Education Dept. shall make necessary FAC arrangements to the post of Director of School Education.

3) Smt. M.Vijaya Suneetha, IAS (2014), Director, Agriculture Marketing is transferred and posted as Collector & District Magistrate, Markapuram District.

4) Sri Kothamasu Dinesh Kumar, IAS (2017), Director, Ayush is transferred and posted as Collector & District Magistrate, Polavaram District. The Secretary to Govt., HM & FW Dept. shall make necessary FAC arrangements to the post of Director, Ayush.

5) Sri Pattanshetti Ravi Subash, IAS (2013), Secretary, Andhra Pradesh Public Service Commission (APPSC) is placed in FAC of the post of Director, Agriculture Marketing.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**G. SAI PRASAD**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education – FAC arrangements to the post of Director of School Education – Orders – Issued.

**SCHOOL EDUCATION (SERVICES.I) DEPARTMENT**

**G.O.RT.No. 36** **Dated: 26-03-2026**

**Read:**

G.O.Rt.No.627, General Administration (SC.A) Department, dated:20.03.2026.

****

**ORDER :**

In the G.O. read above, Government have transferred Sri Vijay RamaRaju V, IAS, Director of School Education and placed him at the disposal of Municipal Administration & Urban Development Department for being posted as Commissioner, A.P Capital Region Development Authority (APCRDA). It was further ordered therein to make Full Additional Chargearrangements to the post of Director of School Education.

2. Accordingly, Sri P.Rajit Basha, IAS, Director, Intermediate Education, is kept in Full Additional Charge to the post of Director of SchoolEducation, until further orders.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**KONA SASIDHAR**

SECRETARY TO GOVERNMENT

***

**PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION :: ANDHRA PRADESH, AMARAVATI.**

**Present : Sri. V.Vijay Rama Raju, I.A.S.,**

**Rc.No.30027/14/2024-A&I,** **Dated:04-03-2026**

**Sub:** SE – Academics and Inspections - Preservation of Earned Leaves to the Staff who have attended SSC Advances Supplementary Examination works during summer vacation in the Year 2024-25 – Reg

**Ref:** 1. This office Procs.Rc.No.362/E1-1/2013, Dated:16.11.2013.

2. Certain representations from Teachers Associations.

*****

The attention of all the District Educational Officers in the State is invited to the reference 2nd cited, wherein several representations have been received from teachers' associations requesting preservation of Earned Leave to the Head Masters/Teachers/Non-Teaching staff under the control of the School Education Department, who worked during the summer vacation for the conduct of SSC Advanced Supplementary Examinations held during the academic year 2024–25.

It is further informed that the payment of examination fee for the failed students is scheduled from 24-04-2025 to 30-04-2025 (without late fee), and with late fee of Rs.50/- from 01-06-2025 to 18-06-2025 for SSC Advanced Supplementary Examinations, 2025. The examinations held from 19-05-2025 to 28-05-2025.

In this regard, all the District Educational Officers in the state are informed that, clear instructions have already been issued regarding the preservation of Earned Leave for teachers and non-teaching employees working in schools.

Therefore, all the District Educational Officers in the State are requested to follow the instructions issued vide reference 1st cited scrupulously, without any deviation duly ensuring the actual days of duties done by the concerned by preventing from summer vacation as per the above examination schedule, and report compliance.

**Encls:** As above

**Vijay Rama Raju V I.A.S**

Director of School Education

***

**GOVERNMENT OF ANOHRA PRADESH**

**PAY AND ACCOUNTS OFFICE :: MANGALAGIRI**

**Letter No.PAO/Co-ordination-IIU./I2025-26/726**

**Dt.:09.03.2026**

| From | To |
| --- | --- |
| K.Padmaja | The ceo's of Secretariat Deptts |
| Pay and Accounts Officer, | Heads of the Departments |
| 2nd Floor, Nidhi Shavan, | Andhra Pradesh |
| Mangalagiri | Amaravati. |
| Guntur Dist. - 522 503 | |

**Sir / Madam.**

**Sub :** PAC, Mangalagiri - Submission of Salary bills for the month of March 2026 payable on or after 1s1 April 2026 should be generated with the Bill ID: 2026-only -Intimation - Reg.

**Ref:** Mail received from AP..C..F..S...S on 04.03.2026.

***

The personal attention of the eeos of Secretariat Departments and Heads of the Departments, AP, Amaravati is invited to the subject and reference cited , they are informed that the Regular salaries and similar type of claims viz., Wages, GIA-salaries, Work charged Establishment salaries, Professional services, other professional services, Outsourcing salaries, Other Contractual services, GIA-

Contract services, GIA- Outsourcing services etc. for the month of March 2026 payable on or after 1s t April 2026 should be generated with CFMS Bill 10 which starts with the year 2026 only. The bills generated with the year 2025 will not be admitted in audit.

Hence, all the CCOs of Secretariat Departments and Heads of the Departments are requested to issue the instructions to the DOOs concerned to avoid delay in admitting the salary claims.

Yours faithfully,

**PAY AND ACCOUNTS OFFICER**

***

**PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION :: ANDHRA PRADESH**
**Present: Sri Vijay Rama Raju. V, I.A.S.,**
**Rc.No.30027/2/2023-A&I-CSE,**
**Dated:13-03-2026**

**Sub:** SE – Academic Calendar 2025-26 – Commencement of Half -a-Day Schools from March 16th 2026 – Orders - Issued.
Ref: Academic Calendar Year 2025-26.

***

**O R D E R:**

Attention of all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State is invited to the reference cited, and are informed that in pursuance with the Academic Calendar for the year 2025-2026, it is decided to implement half-day schools w.e.f.16-03-2026 to till the end of the Academic Year in the State, in order to protect students from the rising temperatures in the State.

During this period, classes from 1st to 10th will operate from **7:45 AM to 12:30 PM**. This schedule shall be followed by all managements of schools, including Government, Zilla Parishad, Municipal, Aided, and Private Recognized Unaided Schools in the State. Further, the Mid-Day Meal Programme will continue during this period, ensuring that students receive the necessary nutrition.

Therefore, all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State are hereby instructed to strictly comply with the above instructional timings for Government, Zilla Parishad, Municipal, Aided, and Private Recognized Unaided Schools in the State, as indicated in the Academic Calendar for the year 2025–26, without any deviation.

**Vijay Rama Raju V I.A.S**
Director of School Education

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS, AMARAVATI AT ::MANGALAGIRI**
**Memo No: FIN02-18069/26/2026-H SEC-DTA Dt.17-03-2026**

**Sub:** PS - T&A Department - Processing of Payroll of the temporary employees working in Govt, like contract employees etc. Through NIDHI portal- Instructions for allowing February-2026 salaries in CFMS – Reg

**Ref:** 1. Cir. Memo No.1389438/HROPDPP/49/2021 Dt:16-02-2026 of Finance(HR.I-PLG & POLICY).
2. This office Memo No: FIN02-18069/26/2026-H SEC-DTA Dt:14-03-2026

****

Personal attention of all the DTAOs is invited to the references cited. It has been instructed to bring all the contract employees working in Government into Nidhi Portal for drawal of salaries beginning from the month of February, 2026.

However, it is decided to admit the salaries of the said contract employees for the month of February, 2026 in usual procedure through CFMS duly exempting from processing in Nidhi Portal.

Therefore, all the DTAOs in the state are instructed to admit the salaries of contract employees working in the Government for the month of February, 2026 through CFMS in the usual procedure. The salaries for the month of March, 2026 payable in April, 2026 shall be admitted strictly through NIDHI portal only.

**PADMAJA KARE**
Director of Treasuries and Accounts

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**FINANCE (HR.I-PLG & POLICY) DEPARTMENT**
**Circular Memo No.1389438/HR0PDPP/49/2021, dt:18-03-2026**

**Sub:** Payroll in NIDHI portal – Migration of Contract employees, PartTime Employees into the payroll application etc.- Reg.

**Ref:** Circular Memo No. No.1389438/HR0PDPP/49/2021, dt:16-02-2026.

***

In the reference cited, instructions were issued to migrate all Contract Employees, Part-Time Employees and other Temporary Employees into the NIDHI Payroll Application with effect from the salary month of February, 2026.

2. It is observed that most of the Heads of Departments have not yet completed the migration process for the salary month of February 2026, which has resulted in delays in the disbursement of salaries and wages to such employees. In view of the hardship being faced by these employees due to the delay in salary payments, it has been decided to permit the drawal of salaries for the month of February, 2026 through the earlier mode in CFMS. This may be treated as a onetime relaxation, allowed purely to avoid inconvenience to the employees concerned.

3. It is further informed that from the salary month of March, 2026, onwards,salaries for all such employees shall be **strictly processed** only through the NIDHI Payroll Application, and no further relaxation / exemption will be permitted. Therefore, all Heads of Departments are requested to ensure the onboarding and migration of all such employees into the NIDHI Payroll Application are completed strictly in accordance with the prescribed procedure, without fail.

4. All **Special Chief Secretaries / Principal Secretaries / Secretaries to Government** are requested to ensure that the migration and onboarding process is completed by all Departments and Heads of Departments under their administrative control, so that the salaries from **March, 2026 onwards** are processed only through the NIDHI Payroll Application.

5. The Director of Treasuries and Accounts (DTA), Pay and Accounts Officer (PAO) and the Chief Executive Officer, APCFSS are requested to ensure that the onboarding process in the NIDHI Payroll Application is carried out smoothly without any technical or procedural issues. The DTA and PAO shall also ensure that the salary bills for February, 2026 submitted through CFMS are processed expeditiously so as to facilitate timely payment of salaries to the employees concerned.

**Vadarevu Vinay Chand I.A.S**

SECRETARY TO GOVERNMENT

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**BOARD OF SECONDARY EDUCATION**

**Rc.No. SPL/DGE/03/01 Dated: 19-03-2026**

**PRESS NOTE SSC Public Examinations, March 2026**

The Government of Andhra Pradesh, vide G.O. Rt. No. 612, General Administration (POLL.B) Department, Dated: 19-03-2026 has declared 21st March 2026 (Saturday) as a public holiday on account of Eid-ul-Fitr (Ramzan).

In view of the said declaration of public holiday, and in order to ensure that no inconvenience is caused to the students appearing for the SSC Public Examinations, March 2026, the 3rd Language Subject - English Examination (Paper Code 13E & 14E) scheduled on 21st March 2026 stands postponed and the said examination i.e., **3rd Language Subject - English Examination (Paper Code 13E & 14E) shall now be conducted on 2nd April 2026 (Thursday) from 09:30 AM to 12:45 PM.**

All students, parents, and stakeholders are hereby informed to take note of the above change. The Regional Joint Directors of School Education (RJDSEs) and District Educational Officers (DEOs) are instructed to give wide publicity to the revised schedule and to ensure that the information is effectively communicated to all DyEOs, MEOs, Headmasters, all the appointed examination staff (CS/ DOs, Invigilators etc.) and all the students appearing for the ongoing SSC Public Examinations, March 2026.


Further, all District Educational Officers (DEOs) shall make necessary logistical arrangements in their respective districts for the smooth and orderly conduct of the rescheduled examination on 2nd April 2026, including readiness of examination centres, deployment of personnel, and other necessary logistical arrangements.

**DIRECTOR**

GOVERNMENT EXAMINATIONS

***

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు




శ్రీకాకుళం




అనకాపల్లి



పాడేరు



పోలవరం




కాకినాడ



కోనసీమ



తూర్పుగోదావరి




ఏలూరు



ఎన్.టి.ఆర్.




గుంటూరు



బాపట్ల



కర్నూలు



మార్కాపురం



నెల్లూరు




తిరుపతి

RNI : APMUL/2019/80460 VOL - 7 ISSUE - 04 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 28/03/2026 Date of Posting : 1,2 /04/2026 Lic.No.D/VJ/159/2024-26

# ఏవిఎస్ వర్ధంతి కార్యక్రమాలు



విజయనగరం



విశాఖపట్నం


కోనసీమ



తూర్పుగోదావరి


ఏలూరు



కృష్ణా



గుంటూరు



పల్నాడు



నెల్లూరు



కర్నూలు



తిరుపతి



ప్రకాశం



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏవిఎస్ వర్ధంతి కార్యక్రమం

TO

______________________________

______________________________

______________________________

______________________________